News Daily
ఎడిటర్ : B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 02 | సంచిక :310 | ఖమ్మం | మంగళవారం, డిసెంబర్ 24, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## స్మగ్లింగ్ చేసే హీరోకు జాతీయ అవార్డులా?

### పుష్ప సినిమాపై మంత్రి సీతక్క తీవ్ర ఆగ్రహం



- జై భీమ్ లాంటి సినిమాకు అవార్డులు రాలేదని ఆవేదన
- పోలీసుల బట్టలు విప్పి నిలబెట్టే సినిమాలకు అవార్డులివ్వడమేమిటని ప్రశ్న
- పుష్ప సినిమా చూసి రెండు మర్డర్లు చేసిన నేరస్థులు దొరికారన్న మంత్రి

పుష్ప సినిమాకు గాను అల్లు అర్జున్ కు జాతీయ అవార్డు రావడంపై తెలంగాణ మంత్రి సీతక్క తీవ్ర విమర్శలు చేశారు. ఎర్ర చందనం దొంగలకు జాతీయ అవార్డులా? అంటూ మండిపడ్డారు. ఈరోజు ఓ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి మాట్లాడుతూ... జై భీమ్ లాంటి సందేశాత్మక సినిమాలకు అవార్డులు రాలేదన్నారు. కానీ పోలీసుల బట్టలు విప్పి నిలబెట్టే సినిమాలకు

వివరాలు 2లో..



# సైబర్ టెర్రర్!

## ఈ ఏడాది రూ. 1,866 కోట్లు స్వాహా

- 2023తో పోల్చితే 18% పెరిగిన నేరాలు
- ఈ ఏడాది 1,14,174 ఫిర్యాదులు
- రాష్ట్రంలో ఏడు సైబర్ క్రైమ్ స్టేషన్లు
- 519 కేసులు నమోదు.. 186 మంది అరెస్ట్

వివరాలు 2లో..

- టాప్ 5 మోసాల జాబితా: వ్యాపారంలో పెట్టుబడి-షేర్లు, పార్ట్‌టైమ్ ఉద్యోగాలు, డిజిటల్ అరెస్టు, ఫేక్ కస్టమర్ కేర్, డెబిట్/క్రెడిట్‌కార్డుల మోసాలు.
- కేసుల తీవ్రత ఎక్కడ ఎక్కువంటే: సైబరాబాద్ (25,112), హైదరాబాద్(20,299), రాచకొండ(14,815), వరంగల్(3,531), సంగారెడ్డి(3132).
- బాధిత వర్గాలు: ప్రయివేటు ఉద్యోగులు 56%, స్వయం ఉపాధి పొందుతున్న వారు 10%, వ్యాపారులు 9%, విద్యార్థులు 9%, ప్రభుత్వ ఉద్యోగులు 5%, గృహిణులు 5%, ఇతరులు 6%.

రాష్ట్రంలో గతేడాదితో పోల్చితే ఈ సంవత్సరం సైబర్ నేరాలు 18% పెరిగాయని టీజీ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖాగోయల్ తెలిపారు. ఎన్‌సీఆర్‌పీ ద్వారా వచ్చిన 1,14,174 ఫిర్యాదుల్లో బాధితులు రూ.1866.9 కోట్లు నష్టపోగా... రూ.176.71 కోట్ల నగదును తిరిగి ఇప్పించినట్లు(రిఫండ్) స్పష్టంచేశారు. బంజారాహిల్స్ పోలీసు కమాండ్ కంట్రోల్ కేంద్రంలో సోమవారం టీజీ సైబర్ సెక్యూరిటీ బ్యూరో 2024 వార్షిక నివేదికను ఎస్పీ దేవేంద్రసింగ్, డీఎస్పీలు కె.వి.ఎం.ప్రసాద్, హరికృష్ణ, భిక్షంరెడ్డి, వాసు, సూర్యప్రకాశ్‌లతో కలసి శిఖాగోయల్ ఆవిష్కరించారు. వివిధ అంశాలపై వివరాలను మీడియాకు వెల్లడించారు.

## విచారణకు రండి



- అల్లు అర్జున్‌కు చిక్కడపల్లి పోలీసుల నోటీసులు
- నేడు ఉదయం 11 గంటలకు విచారణకు హాజరు కావాలని నోటీసులు
- సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో నోటీసులు
- ప్రస్తుతం మధ్యంతర బెయిల్‌పై బయట ఉన్న అల్లు అర్జున్

వివరాలు 2లో..

## తెలంగాణ హైకోర్టులో మోహన్ బాబుకు చుక్కెదురు



- విలేకరులపై దాడి కేసులో నిందితుడిగా ఉన్న మోహన్ బాబు
- ఇటీవల ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేసిన మోహన్ బాబు
- విచారణ జరిపి... పిటిషన్‌ను కొట్టివేసిన హైకోర్టు

వివరాలు 2లో..

## ఏపీకి తెలుగు సినిమా ఇండస్ట్రీ...

### నిర్మాత నాగవంశీ ఏమన్నారంటే..!



- తెలుగు రాష్ట్రాల్లో హాట్ టాపిక్‌గా సంధ్య థియేటర్ ఘటన
- తెలుగు సినిమా పరిశ్రమపై తెలంగాణ సర్కార్ కక్ష గట్టిందంటూ ప్రతి పక్షాల ఫైర్
- సినిమా ఇండస్ట్రీ ఏపీకి తరలి వస్తే... అన్ని ఏర్పాట్లు చేస్తామన్న కొందరు నేతలు
- దాంతో టాలీవుడ్ సినిమా పరిశ్రమ ఏపీకి తరలి వెలు తుందంటూ వార్తలు
- ఆ వార్తలపై తాజాగా నిర్మాత నాగవంశీ క్లారిటీ

వివరాలు 2లో..

## ఈ నెల 30న తెలంగాణ కేబినెట్ సమావేశం

- సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ భేటీ
- ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసిన సీఎస్ శాంతికుమారి
- రైతు భరోసా, రేషన్ కార్డుల విధివిధానాలపై చర్చించే అవకాశం



ఈ డిసెంబర్ 30న తెలంగాణ మంత్రివర్గం సమావేశం కానుంది. రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ భేటీ జరగనుందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు.రైతు భరోసా, రేషన్ కార్డుల విధివిధానాలపై చర్చించే అవకాశాలు ఉన్నాయి. భూమి

వివరాలు 2లో..

## నాలుగు రోజుల పాటు పులివెందులలో పర్యటించనున్న జగన్...

- నేడు పులివెందులకు చేరుకోనున్న జగన్
- 25న క్రిస్మస్ వేడుకల్లో పాల్గొననున్న వైసీపీ అధినేత
- 26న క్యాంపు కార్యాలయంలో ప్రజాదర్బార్

వివరాలు 2లో..



## రోడ్డు నాణ్యతను స్వయంగా పరిశీలించిన పవన్ కల్యాణ్...

- క్షేత్రస్థాయి పర్యటనలు చేస్తున్న పవన్ కల్యాణ్
- కృష్ణా జిల్లా కంకిపాడు మండలంలో పర్యటన
- గొడవర్రు గ్రామంలో నిర్మిస్తున్న బీటీ రోడ్డు పరిశీలన



ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ గత కొన్ని రోజులుగా రాష్ట్రంలో క్షేత్రస్థాయి పర్యటనలు జరుపుతున్నారు. ఇవాళ ఆయన కృష్ణా జిల్లా కంకిపాడు మండలం గొడవర్రు గ్రామంలో పర్యటించారు. ఇక్కడ పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించారు. పల్లె పండుగ కార్యక్రమంలో ఇచ్చిన మాట ప్రకారం గొడవర్రు గామం మీదుగా

వివరాలు 2లో..

## ప్రకాశం జిల్లాలో వరుసగా మూడో రోజు భూప్రకంపనలు



వివరాలు 2లో..

- జిల్లాలోని ముండ్లమూరులో సోమవారం స్వల్పంగా కంపించిన భూమి
- శని, ఆది వారాల్లో కూడా ఇలాగే భూప్రకంపనలు
- భయాందోళనలకు గురవుతున్న స్థానికులు

## పేర్ని నానిని వదిలే ప్రసక్తే లేదు

- నీతులు వల్లించే పేర్ని నాని ఎక్కడున్నారన్న కొల్లు రవీంద్ర
- పేదల బియ్యం కొట్టేసిన వారిని పందికొక్కులా చూడాలని వ్యాఖ్య
- వివరణ కూడా ఇచ్చుకోలేని దుస్థితిలో పేర్ని నాని ఉన్నారని ఎద్దేవా

వివరాలు 2లో..



## తెలంగాణ హైకోర్టులో కేసీఆర్, హరీశ్ రావు క్వాష్ పిటిషన్లు



- మేడిగడ్డ నిర్మాణంలో అవినీతి జరిగిందంటూ భూపాలపల్లి కోర్టులో పిటిషన్
- కేసీఆర్, హరీశ్ రావులకు నోటీసులు జారీ చేసిన కోర్టు
- ఈ నోటీసులు కొట్టివేయాలని కోరుతూ క్వాష్ పిటిషన్లు

వివరాలు 2లో..

# రాష్ట్రంలో 18% పెరిగిన సైబర్ నేరాలు

**కంబోడియా కేంద్రంగా చైనీయులు...**
"కంబోడియా కేంద్రంగా సాగుతున్న సైబర్ మోసాలకు చైనీయులు భారతీయులను ఉపయోగించుకుంటున్నారు. ఉద్యోగాల ఆశచూపి యువకులను ట్రావెల్ ఏజెంట్ల ద్వారా పర్యాటక వీసాలపై బ్యాంకాక్ తీసుకెళ్తున్నారు. అక్కడి నుంచి వియత్నాం, కంబోడియాలకు తరలిస్తున్నారు. వారిని టెలీకాలర్లుగా మార్చుకొని సైబర్ నేరాలకు వాడుకుంటున్నారు. ఇలాంటి 30 మందిని కంబోడియా నుంచి సురక్షితంగా తీసుకొచ్చాం. ఇరవై మంది ట్రావెల్ ఏజెంట్లను అరెస్టు చేశాం. వారిలో దుబాయ్ నుంచి చక్రం తిప్పుతున్న కీలక సూత్రధారి దావూద్‌ను ఇటీవల పట్టుకున్నారు.

**సైబర్ ఠాణాలు.. అవగాహన**
రాష్ట్రంలో నమోదైన 19,653 సైబర్‌క్రైమ్ కేసుల్లో 1,057 మంది నిందితులు అరెస్టయ్యారు. దేశవ్యాప్తంగా 1,16,421 కేసుల్లో వీరి ప్రమేయం ఉన్నట్లు తేలింది. ఈ ఏడాది ఏప్రిల్ 2 నుంచి వరంగల్, ఖమ్మం, కరీంనగర్, సిద్దిపేట, రామగుండం, నిజామాబాద్ కమిషనరేట్లలో సైబర్‌క్రైమ్ ఠాణాలు పనిచేస్తున్నాయి. సైబర్ కేసుల నమోదులో తెలంగాణ దేశంలోని తొలి 5 రాష్ట్రాల్లో ఒకటి. అందుకే వీటిపై అవగాహన కలిగించేందుకు 20,677 కార్యక్రమాలు నిర్వహించాం. ఈ నేరాల దర్యాప్తునకు 850 మంది వారియర్లను గుర్తించి, వీరికి ప్రతి గురువారం శిక్షణ ఇస్తున్నాం. 1930 కాల్‌సెంటర్‌కు వచ్చే ఫోన్‌కాల్స్ నిర్వహణకు కృత్రిమమేధను ఉపయోగించనున్నాం.

**పాన్ ఇండియా తరహాలో ఛేదన**
మొదటి అంతర్రాష్ట్ర ఆపరేషన్‌ను రాజస్థాన్‌లో చేపట్టాం. దేశవ్యాప్తంగా 2వేలు, రాష్ట్రంలో 189 కేసులతో ప్రమేయమున్న 27 మంది నిందితులను స్వయంగా అరెస్టు చేశాం. ఇతర రాష్ట్రాల సైబర్‌క్రైమ్ పోలీసులకు తోడ్పాటు అందిస్తున్నాం. డేటా ఎనాలసిస్‌తో సైబర్ నేరాలతో లింకులున్న 1,057 మంది అరెస్టుకు సహకరించాం. దేశంలో సైబర్ నేరగాళ్లకు సహకరిస్తున్న 325 హాట్‌స్పాట్లను గుర్తించాం. వాటిలో తెలంగాణ లేదు" అని శిఖాగోయల్ వివరించారు.

## తెలంగాణ హైకోర్టులో మోహన్ బాబుకు చుక్కెదురు

తెలంగాణ హైకోర్టులో సినీ నటుడు మోహన్ బాబుకు చుక్కెదురైంది. ఆయన దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్ ను హైకోర్టు కొట్టివేసింది. జల్‌పల్లిలోని తన ఇంటి వద్ద విలేకరులపై దాడి కేసులో మోహన్ బాబు నిందితుడిగా ఉన్నారు. ఈ కేసులో మోహన్ బాబును ఏ క్షణంలోనైనా అరెస్ట్ చేస్తారనే ఊహాగానాలు వినిపించాయి. ఈ క్రమంలో ఆయన ముందస్తు బెయిల్ కోరుతూ ఇటీవల పిటిషన్ దాఖలు చేశారు. అనారోగ్యంతో ఉన్నందున బెయిల్ ఇవ్వాలని కోరారు. విచారించిన హైకోర్టు ఈ పిటిషన్‌ను కొట్టివేసింది. ప్రస్తుతం మోహన్ బాబు తిరుపతిలో ఉన్నట్లు ఆయన తరఫు న్యాయవాది హైకోర్టుకు తెలిపారు.

## స్మగ్లింగ్ చేసే హీరోకు జాతీయ అవార్డులా?

- మొదటి పేజి తరువాయి
అవార్డులు ఇస్తున్నారని పుష్ప సినిమాను ఉద్దేశించి ఆక్షేపించారు. కేంద్ర ప్రభుత్వం ఎలాంటి సినిమాలను ప్రోత్సహిస్తుందో ఆలోచించాలన్నారు. మానవ హక్కులను కాపాడే లాయర్ జీరో అయినప్పుడు... స్మగ్లింగ్ చేసే నటుడు హీరో ఎలా అవుతాడని ప్రశ్నించారు. సినిమాలో స్మగ్లర్ హీరో అని, కానీ స్మగ్లింగ్‌ను కట్టడి చేసే పోలీస్ విలన్ ఎలా అవుతాడని ప్రశ్నించారు. ఇలాంటి సినిమాలు నేర ప్రవృత్తిని పెంచేలా ఉన్నాయన్నారు. రెండు మర్డర్లు చేసిన వ్యక్తిని పుష్ప–2 థియేటర్లో పట్టుకున్నారని వెల్లడించారు. సందేశాత్మక చిత్రాలు తీస్తేనే ప్రజలు ఆదరించాలని సూచించారు. మానవతా దృక్పథం ఉన్న సినిమాలు రావాల్సి ఉందన్నారు. సినిమాలను మేం గౌరవిస్తామని, సినిమాలు ఓ ఎంటర్‌టైన్‌మెంట్ మాత్రమే అన్నారు. కానీ ప్రజలకు ఎలాంటి సందేశం ఇస్తున్నారనేది ముఖ్యమన్నారు. సినిమా నటులు లేదా నిర్మాతలు లేదా దర్శకులు ఈ సమాజాన్ని ఉన్నతస్థితికి తీసుకెళ్లే ఆలోచనలతో సినిమాలు తీయాలన్నారు.

## భారతరత్న పీవీ.. తెలంగాణ ఠీవి

ఆర్థికవేత్త, రాజనీతిజ్ఞుడు, బహుభాషా కోవిదుడు భారతరత్న, మాజీ ప్రధాని పీవీ నరసింహా రావు వర్ధంతి సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఘనంగా నివాళులర్పించారు. ఆర్థిక సంస్కరణలతో భారతదేశ ముఖచిత్రాన్ని మార్చిన మాజీ ప్రధాని పీవీ నరసింహా రావు తెలంగాణలో పుట్టడం మనందరికి గర్వకారణమని అన్నారు. గడ్డు కాలంలో దేశానికి ప్రధానిగా సేవలందించిన పీవీ.. ఆర్థిక సంక్షోభం నుంచి దేశాన్ని కాపాడారని, తన పాలనతో ఆధునిక భారతానికి బాటలు వేశారని కొనియాడారు.

రాష్ట్ర ఏర్పాటు తర్వాత.. తెలంగాణ ముద్దుబిడ్డ పీవీ నరసింహా రావు గారిని బీఆర్ఎస్ ప్రభుత్వం సముచితంగా గౌరవించిందని ఈ సందర్భంగా కేటీఆర్ గుర్తుచేశారు. పీవీ నరసింహా రావు శత జయంతి ఉత్సవాలను కేసీఆర్ ప్రభుత్వం ఘనంగా నిర్వహించిందన్నారు. నెక్లెస్ రోడ్‌కి పీవీ మార్గ్ అని పేరు పెట్టిందని,
ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేసిందని తెలిపారు. వెటర్నరీ యూనివర్సిటీకి పీవీ పేరు పెట్టిందన్నారు. అంతేగాక పీవీ నరసింహా రావుకి భారతరత్న ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వం తరఫున కేంద్ర ప్రభుత్వానికి తీర్మానం పంపించిందని తెలిపారు. పీవీ కూతురిని ఎమ్మెల్సీగా గౌరవించిందన్నారు. భారతరత్న పీవీ.. తెలంగాణ ఠీవి.. జోహార్ పీవీ! అని కేటీఆర్ ట్వీట్ చేశారు.

## తెలంగాణ హైకోర్టులో కేసీఆర్, హరీశ్ రావు క్వాష్ పిటిషన్లు

మేడిగడ్డ నిర్మాణానికి సంబంధించిన కేసులో తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు తెలంగాణ హైకోర్టులో క్వాష్ పిటిషన్లు దాఖలు చేశారు. మేడిగడ్డ నిర్మాణంలో అవినీతి జరిగిందంటూ గతంలో భూపాలపల్లి కోర్టులో ప్రైవేట్ పిటిషన్ దాఖలైంది. దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం గత జులై 10న కేసీఆర్, హరీశ్ రావులకు
నోటీసులు జారీ చేసింది. ఈ క్రమంలో మేడిగడ్డ నిర్మాణంలో అవినీతి జరిగిందన్న అంశంపై భూపాలపల్లి కోర్టు ఇచ్చిన నోటీసులను కొట్టివేయాలని వారు తాజాగా క్వాష్ పిటిషన్లు దాఖలు చేశారు.

## ఈ నెల 30న తెలంగాణ కేబినెట్ సమావేశం

- మొదటి పేజి తరువాయి

లేని నిరుపేదలకు నగదు బదిలీపై, యాదగిరిగుట్ట ఆలయ బోర్డుపై కేబినెట్ సమావేశంలో చర్చించే అవకాశం ఉంది.

**స్వయం సహాయక బృందాలకు శుభవార్త**
స్వయం సహాయక బృందాలకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. వారి కోసం తొలి విడతలో 231 ఎకరాల్లో విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేయనున్నట్లు సీఎస్ శాంతికుమారి వెల్లడించారు. స్వయం సహాయక బృందాలకు ఉపాధి కల్పన, సోలార్ ప్లాంట్ల ఏర్పాటు, ఎలక్ట్రికల్ బస్సులు ఇవ్వడంపై సీఎస్ ఈరోజు సమీక్ష నిర్వహించారు. తెలంగాణలోని ఐదు జిల్లాల్లో 231 ఎకరాల్లో సోలార్ పవర్ ప్లాంట్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మహిళా సంఘాలకు ఆలయ భూముల్లో సౌర విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తామన్నారు.

# రాబోయే రోజుల్లో వైబ్రెంట్ తెలంగాణ

**విస్తృత అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో అది సాధ్యమే**
**ఖరీఫ్ పంటరుణ లక్ష్యంలో 81.57 శాతం పంపిణీ**
**బ్యాంకర్ల సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**



విస్తృతమైన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో రాబోయే రోజుల్లో వైబ్రెంట్ తెలంగాణను చూస్తారని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. దేశం మొత్తం తెలంగాణ వైపు చూడబోతోందని, మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టును ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నామని, స్కిల్స్, స్పోర్ట్స్ యూనివర్సిటీలను, ఫార్మా విలేజ్‌ను నిర్మించనున్నట్లు తెలిపారు. సోమవారం ప్రజాభవన్‌లో జరిగిన 'రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమితి'(ఎస్ఎల్‌బీసీ) సమావేశంలో ఆయనతోపాటు వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, అన్ని బ్యాంకుల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ " 'తెలంగాణ రైజింగ్' అనే కోణంలో బ్యాంకర్లు దూరదృష్టితో ఆలోచించి రుణాల పంపిణీకి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి. రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణానికి అనుమతులు వచ్చాయి.. త్వరలో టెండర్లు పిలవబోతున్నాం. 2024 ఖరీఫ్ (వానాకాలం) సీజన్లో రూ.54,480 కోట్ల పంటరుణాల లక్ష్యం కాగా రూ.44,438 కోట్లు(81.57 శాతం) బ్యాంకులు ఇచ్చాయి.
ప్రస్తుత రబీ (యాసంగి) సీజన్ పంటరుణాల పంపిణీకి మరో నెలరోజుల సమయం ఉన్నందున వేగం పెంచాలి. బ్యాంకర్లకు వసూళ్లు పెరిగినా రుణాల పంపిణీ తగ్గింది.. ఇది సహజ సూత్రాలకు విరుద్ధంగా ఉంది. రాష్ట్ర ప్రభుత్వం రెండు నెలల వ్యవధిలోనే రూ.21 వేల కోట్లు రైతు రుణమాఫీ కింద బ్యాంకులకు జమ చేసింది. వ్యవసాయ యాంత్రీకరణ ఎగ్జిబిషన్ల ఏర్పాటుపై దృష్టి పెట్టాలి. ఈ యంత్రాలకు, ఆయిల్‌పామ్ పంట సాగుకు రుణాలిచ్చే విషయంలో బ్యాంకర్లు ఉదారంగా వ్యవహరించాలి. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు రుణాలు ఇవ్వడంపై బ్యాంకర్లు శ్రద్ధ చూపితే ఎక్కువ మందికి ఉపాధి, పెద్ద మొత్తంలో వస్తు ఉత్పత్తి జరిగి జీఎస్‌డీపీ పెరుగుతుంది. స్వయం సహాయక సంఘాల సభ్యుల ద్వారా 1000 మెగావాట్ల స్థాపిత సామర్థ్యంతో సౌర విద్యుదుత్పత్తి ప్లాంట్ల ఏర్పాటుకు వారితో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. రాష్ట్రంలో హరిత ఇంధన ఉత్పత్తికి బ్యాంకర్లు పెట్టుబడులు సమకూర్చాలి" అని భట్టి కోరారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇచ్చిన అప్పులు వసూలు కాకపోతే బ్యాంకింగ్ వ్యవస్థకు, సమాజానికి నష్టమని చెప్పారు. రుణాలను నిర్దేశిత లక్ష్యం మేరకు ఇవ్వకపోతే బ్యాంకర్లపై ప్రజలకు విశ్వాసం పోతుందని పేర్కొన్నారు.

## పేర్ని నానిని వదిలే ప్రసక్తే లేదు

వైసీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నాని గోడౌన్ లో రేషన్ బియ్యం మిస్సింగ్ కేసుపై మంత్రి కొల్లు రవీంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పేర్ని నానికి సహకరిస్తున్నారంటూ ఆరోపణలు ఉన్న అధికారులకు ఆయన వార్నింగ్ ఇచ్చారు. దీనిపై విచారణ జరుపుతామని... అధికారుల పాత్ర ఉందని తేలితే వారిపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. పదేపదే నీతులు వల్లించే పేర్ని నాని ఇప్పుడు ఎక్కడున్నారని ప్రశ్నించారు. పేదల బియ్యం కొట్టేసిన పేర్ని నానిని పందికొక్కులా చూడాలని అన్నారు. తప్పుడు
పనులు చేసి డబ్బులు కడితే పేర్ని నాని దొర అవుతాడా? అని ప్రశ్నించారు. తప్పు చేసిన వారిని వదిలే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఈ కుంభకోణంపై సిట్ ఏర్పాటుకు సిఫారసు చేస్తానని చెప్పారు. కక్ష సాధింపులకు పాల్పడాల్సిన అవసరం తమకు లేదని... కక్ష సాధింపు చేస్తే స్కాంలో ఉన్న పేర్ని నాని కుటుంబం మొత్తాన్ని జైలుకు పంపేవాళ్లమని అన్నారు. దారి మళ్లిన బియ్యంపై వివరణ కూడా ఇచ్చుకోలేని దుస్థితిలో నాని ఉన్నారని చెప్పారు. తప్పు చేయనప్పుడు దొంగలా తప్పించుకుని తిరగడం ఎందుకని ఎద్దేవా చేశారు.

## ప్రకాశం జిల్లాలో వరుసగా మూడో రోజు భూప్రకంపనలు

ఏపీలోని ప్రకాశం జిల్లాను వరుస భూప్రకం పనలు వణికి స్తున్నాయి. జిల్లాలోని ముం డ్లమూరులో సోమవారం ఉదయం 11 గంటల ప్రాంతం లో మరోసారి స్వల్పంగా భూమి కంపిం చింది. కాగా, జిల్లాలో
ఇలా భూప్రకంపనలు రావడం ఇది వరుసగా మూడో రోజు. శని, ఆది వారాల్లో కూడా ఇలాగే భూప్రకంపనలు చోటు చేసుకున్నాయి. దీంతో జిల్లా ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. ఈరోజు భూమి కంపించిన సమయంలో ప్రజలు భయంతో ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. అసలేం జరుగుతోందో అర్థం కావట్లేదని స్థానికులు వాపోతున్నారు.

## నాలుగు రోజుల పాటు పులివెందులలో పర్యటించనున్న జగన్...

వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ తన సొంత నియోజ కవర్గం పులివెందుల లో పర్యటించను న్నారు. నా లుగు రోజుల పాటు ఆయన పులివెం దులలో పర్యటించబోతున్నారు. జగన్ పులివెందుల షెడ్యూల్ ను
వైసీపీ ప్రకటిం చింది. జగన్ (డిసెంబరు 24) పులివెం దులకు చేరుకుంటారు. 25వ తేదీన సీఎస్ఐ చర్చిలో క్రిస్మస్ వేడుకల్లో జగన్ పాల్గొంటారు. అదేరోజు సాయంత్రం తాతిరెడ్డిపల్లిలో ఓ కార్యక్రమానికి హాజరవుతారు. 26న పులివెందుల క్యాంపు కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహిస్తారు. 27వ తేదీన పులివెందులలో ఓ వివాహ వేడుకకు హాజరవుతారు. అనంతరం పులివెందుల పర్యటన ముగించుకుని తిరుగుపయనం అవుతారు.

## రోడ్డు నాణ్యతను స్వయంగా పరిశీలించిన పవన్ కల్యాణ్...

- మొదటి పేజి తరువాయి
తోట్లవల్లూరు మండలం రొయ్యూరు గ్రామానికి నిర్మిస్తున్న రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. అధికారులను అడిగి పనులు జరుగుతున్న తీరును తెలుసుకున్నారు. అంతేకాదు, ఈ బీటీ రోడ్డు మూడు లేయర్ల నాణ్యతను స్వయంగా తనిఖీ చేశారు. అడుగు మేర రోడ్డును తవ్వి తీసిన శాంపిల్స్ ను పరీక్షించారు. అనంతరం అధికారులకు పలు సూచనలు చేశారు.

## ఏపీకి తెలుగు సినిమా ఇండస్ట్రీ...

'పుష్ప–2' ప్రీమియర్ షో సందర్భంగా సంధ్య థియేటర్‌లో చోటు చేసుకున్న తొక్కిసలాట ఘటన రెండు తెలుగు రాష్ట్రాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ ఘటన నేపథ్యంలో అల్లు అర్జున్ అరెస్టుతో తెలంగాణ సర్కార్ తెలుగు సినిమా పరిశ్రమపై కక్ష గట్టిందంటూ ప్రతి పక్షాలు ఫైర్ అవుతున్నాయి. ఈ క్రమంలో సినిమా ఇండస్ట్రీ ఏపీకి తరలి వస్తే... అన్ని ఏర్పాట్లు చేస్తామని కొందరు నేతలు అన్నారు. దాంతో టాలీవుడ్ సినిమా పరిశ్రమ ఏపీకి తరలి వెళుతుందని వార్తలు వచ్చాయి. అయితే, వార్తలపై తాజాగా నిర్మాత సూర్యదేవర నాగవంశీ స్పందించారు. తాను నిర్మాతగా ఉన్న డాకూ మహారాజ్ ఈ సంక్రాంతికి విడుదల అవుతున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో సోమవారం నాడు ఆ సినిమా మేకర్స్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగానే ప్రస్తుతం తెలుగు చిత్ర పరిశ్రమలో నెలకొన్న పరిస్థితులపై ఆయన మాట్లాడారు. తెలుగు సినిమా ఇండస్ట్రీ ఏపీకి తరలి

**వెళుతుందనే వార్తలపై ఆయన స్పందించారు.**
టాలీవుడ్ ఇండస్ట్రీ ఏపీకి తరలి వెళుతుందనే ప్రచారం కరెక్ట్ కాదన్నారు. తాను ఇక్కడే ఖరీదైన ఇల్లు కట్టుకున్నానని, ఇప్పుడు ఏపీకి వెళ్లి ఏం చేస్తానని అన్నారు. అలాగే తెలుగు చిత్రసీమకు రెండు తెలుగు రాష్ట్రాలు సమానమేనని పేర్కొన్నారు. ఇక త్వరలో ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో భేటీ విషయంపై మాత్రం తనకు ఎలాంటి సమాచారం లేదన్నారు.

## విచారణకు రండి

హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లోని సంధ్య థియేటర్‌లో జరిగిన తొక్కిసలాట కేసులో సినీ నటుడు అల్లు అర్జున్‌కు సోమవారం చిక్కడపల్లి పోలీసులు నోటీసులు జారీచేశారు. ఏ11 నిందితుడిగా ఉన్న అల్లు అర్జున్‌ను మంగళవారం ఉదయం 11 గంటలకు చిక్కడపల్లి పోలీస్‌స్టేషన్‌లో విచారణకు హాజరు కావాల్సిందిగా పేర్కొన్నారు. ఈ నెల 4న రాత్రి సంధ్య థియేటర్‌లో పుష్ప 2 ప్రీమియర్‌షో చూసేందుకు అల్లు అర్జున్ వచ్చిన సమయంలో జరిగిన తొక్కిసలాటలో రేవతి అనే మహిళ మరణించగా ఆమె కుమారుడు శ్రీతేజ్ గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. పోలీసులు అనుమతి నిరాకరించినా ర్యాలీ నిర్వహించి ఒకరి మృతికి కారణమయ్యాడనే అభియోగంతో చిక్కడపల్లి పోలీసులు కేసు నమోదు చేసి అల్లు అర్జున్‌ను అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ఆయనకు హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేయటంతో చంచల్‌గూడ జైలు నుంచి విడుదలయ్యారు. అనంతరం చోటు చేసుకున్న పరిణామాల నేపథ్యంలో పోలీసులు ఆయనను విచారించేందుకు సిద్ధమయ్యారు.

# గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- ఈ నెల 27, 28 తేదీల్లో జరిగే రాష్ట్ర వ్యాప్త టోకెన్ సమ్మెను జయప్రదం చేయండి.
- ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షులు ఆర్. మధుసూదన్ రెడ్డి.



**సి కె న్యూస్, పినపాక నియోజకవర్గం, డిసెంబర్ 23:** గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 27, 28 తేదీల్లో జరిగే రాష్ట్రవ్యాప్త టోకెన్ సమ్మెను జయప్రదం చేయాలని, టి యు సి ఐ జిల్లా అధ్యక్షులు ఆర్. మధుసూదన్ రెడ్డి గ్రామ పంచాయతీ కార్మికులను కోరారు. టోకెన్ సమ్మెకు సంబంధించిన సమ్మె నోటీసు ను పినపాక ఎంపీడీవో, ఎంపీవో గార్లకు ఇవ్వడం జరిగింది. అనంతరం గ్రామపంచాయతీ కార్మికుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులు చెత్త, చెదారం మధ్య పని చేస్తూ తమ ఆరోగ్యాలను పణంగా పెట్టి పల్లెలను శుభ్రంగా ఉంచుతూ ప్రజల ఆరోగ్యాలను కాపాడుతుంటే వారి సమస్యలను పరిష్కరించవలసిన ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. వారికి శ్రమకు తగ్గ ఫలితం ఇవ్వకుండా వారి శ్రమను కారు చౌకగా దోచుకుంటున్నారని విమర్శించారు. మున్సిపాలిటీలో, గ్రామపంచాయతీలో పనిచేసే కార్మికులు ఒకే పని చేస్తున్నప్పటికీ మున్సిపాలిటీలో జీవో నెంబర్ 60 ప్రకారం16,500 చెల్లిస్తుంటే గ్రామపంచాయతీ కార్మికులకు మాత్రం 9500 మాత్రమే చెల్లిస్తున్నారన్నారు. ఈ వేతనాలు కూడా ప్రతి నెల చెల్లించకుండా నెలల తరబడి పెండింగ్ పెడుతున్నారు అన్నారు. దీనివల్ల కుటుంబ పోషణ భారమై కార్మికులు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారు అన్నారు. మల్టీపర్పస్ విధానం పేరుతో అనుభవం లేని పనులు చేయించడం వలన అనేక మంది మృత్యువాత పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వీరికి ఎలాంటి చట్టబద్ధ హక్కులు, సౌకర్యాలు కల్పించడం లేదన్నారు. గ్రామపంచాయతీ కార్మికులకు జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని, గ్రామపంచాయతీ కార్మికులకు ప్రతినెల జీతాలు చెల్లించుటకు ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ ను కేటాయించాలని, మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలని,

ఉద్యోగ భద్రత కల్పించాలని, పిఎఫ్, ఈఎస్ఐ, ఇన్సూరెన్స్ సౌకర్యాలు కల్పించాలని, పదవీ విరమణ బెనిఫిట్ కింద 5 లక్షలు చెల్లించాలని, కార్మికులు మరణించినా, పదవీ విరమణ పొందినా వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించాలని తదితర డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ, గ్రామపంచాయతీ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఈ నెల 27, 28 తేదీలలో రాష్ట్రవ్యాప్త టోకెన్ సమ్మె కు పిలుపునివ్వడం జరిగిందని, ఈ టోకెన్ సమ్మెలో ప్రతి ఒక్క గ్రామ పంచాయతీ కార్మికుడు పాల్గొని విజయవంతం చేసి ప్రభుత్వానికి కనువిప్పు కలిగించాలన్నారు.

ఈ సమావేశంలో తిరుపతి, భాస్కర్, సతీష్, శంకర్, బుజ్జిబాబు, లక్ష్మయ్య, రామకృష్ణ, బాలరాజు, నాగరాజు, చంటి, కృష్ణ, ప్రసాద్ ,పాపారావు,తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర హెూంశాఖ మంత్రి బహిరంగంగా క్షమాపణ చెప్పాలి

- తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో నిరసన



**సీకే న్యూస్, పినపాక నియోజకవర్గ డిసెంబర్ 23,** కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని, తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం, తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో సోమవారం నిరసనలు చేపట్టారు. మండల పరిధిలోని ఈ.బయ్యారం క్రాస్ రోడ్డు వద్ద గిరిజన సంఘం జిల్లా నాయకులు మడివి రమేష్, మండల అధ్యక్షులు దుబ్బా గోవర్ధన్ ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు. పార్లమెంట్ సాక్షిగా అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షాకు ప్రధాని మోడీ మద్దతివ్వడం దారుణమన్నారు . కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మత విద్వేషాలు రెచ్చగొడుతూ, కులాల మధ్య మతాల మధ్య చిచ్చు పెట్టేందుకు ప్రయత్నిస్తోందని మండిపడ్డారు. ఇటీవల కాలంలో దళితులు, మహిళలపై దాడులు జరుగుతుంటే ఖండించకపోవడం బిజెపి దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు. అమిత్ షా వ్యాఖ్యలకు బేసరత్తుగా పార్లమెంటులో క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘ నాయకులు పాల్గొన్నారు.

# బస్టాండ్, మరుగుదొడ్లు నిర్మించండి

- ప్రజావాణిలో నివేదించిన అడ్వకేట్ కర్నె రవి



**సి కె న్యూస్, బూర్గంపాడు, డిసెంబర్ 23,** బూర్గంపాడు మండలం సారపాక జంక్షన్ లో బస్టాండ్, మరుగుదొడ్ల సౌకర్యం కల్పించాలని మణుగూరు సామాజిక కార్యకర్త అడ్వకేట్ కర్నె రవి, జిల్లా కలెక్టర్ ను కోరారు. సోమవారం ఆయన కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజావాణిలో పలు సమస్యలతో కూడిన దరఖాస్తులు అందజేశారు. పారిశ్రామిక ప్రాంతంగా అభివృద్ధి చెందుతున్న సారపాక కు నిత్యం వేలాదిమంది రాకపోకలు సాగిస్తున్నారన్నారు. పలు రాష్ట్రాల నుంచి భక్తులు రామాలయానికి వస్తుంటారని, సారపాక జంక్షన్లో బస్టాండ్ మరియు మరుగుదొడ్లు లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన కలెక్టరేట్ సిబ్బందికి తెలిపారు. ప్రజలు భక్తుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని సారపాక జంక్షన్లో సరైన బస్టాండ్ మరుగుదొడ్ల సౌకర్యం కల్పించాలని కోరారు.

# సింగరేణి సేవా సభ్యుల సామాజిక సేవలు స్ఫూర్తిదాయకం

- ఏరియా సేవా అధ్యక్షురాలు దుర్గం సుమతి రాం చందర్ ప్రశంస
- సింగరేణి డే సందర్భంగా సామాజిక కార్యక్రమాలు నిర్వహించిన సేవా సభ్యులు



**సీకే న్యూస్, పినపాక నియోజకవర్గం డిసెంబర్ 23,** సింగరేణి సేవా సభ్యుల సామాజిక సేవలు స్ఫూర్తిదాయకమని ఏరియా సేవా అధ్యక్షురాలు దుర్గం సుమతి రాంచందర్ ప్రశంసించారు. సింగరేణి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మణుగూరు ఏరియా సింగరేణి ఎంప్లాయిస్ వైవ్స్ అసోసియేషన్ (సేవా) సభ్యుల భాగస్వామ్యంలో సోమవారం ఉదయం పీవీ కాలనీ భద్రాద్రి స్టేడియం సేవా సమితి స్టాల్ ప్రారంభోత్సవం సందర్భంగా ఏరియా సేవా అధ్యక్షురాలు దుర్గం సుమతి రామచందర్ చేతుల మీదుగా అశ్వాపురం ఆరిఫా అండ్ రోష్ని వృద్ధాశ్రమానికి నూట పాతిక కిలోల బియ్యం నిర్వాహకులు షహనాజ్ కి సంతోష్ నగర్ శ్రీ విద్యాభ్యాస (పూర్వ బాల వెలుగు) పాఠశాల ఉపాధ్యాయిని చంద్రకళకు ఐదు వేల రూపాయల వేతన రూపంలో చెల్లించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. సేవ సభ్యుల సామాజిక సేవలను అభినందించారు. అలాగే సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో అనేకమంది యువతులకు మహిళలకు చేతివృత్తులలో శిక్షణ ఇప్పిస్తూ మహిళలను ఆర్థిక స్వావంబన దిశగా సంస్థ ప్రోత్సహిస్తుందని ఆమె అన్నారు. శిక్షణ కేంద్రాలను మణుగూరు చుట్టుపక్కల యువతులు మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. టైలరింగ్ లో శిక్షణ పొందుతున్న పలువురు యువతులు మహిళలు తయారుచేసిన డ్రస్సులను స్టాల్ లో ప్రదర్శనకు పెట్టారు. ఈ సందర్భంగా వివిధ కోర్సులలో శిక్షణ పొందుతున్న యువతులు ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. సేవా సభ్యులు యువతులు సేవా స్టాల్ ను సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. సందర్శకుల రాకతో స్టాల్ వద్ద ఎంతో సందడి నెలకొంది. ఈ కార్యక్రమంలో ఏరియా ఇన్ చార్జ్ జిఎం వెంకట రామారావు, ఎస్ ఓ టు జి ఎం డి శ్యాంసుందర్, ఏరియా ఇంజనీర్ ఆర్ శ్రీనివాస్, ఏరియా అధికార ప్రతినిధి ఎస్ రమేష్, శారద రామారావు, సేవా సమితి కోఆర్డినేటింగ్ ఆఫీసర్ సింగు శ్రీనివాస్, రామేశ్వర్, సేవా కార్యదర్శి షాకీరా రవూఫ్, అవినాష్, సెక్యూరిటీ ఆఫీసర్ శ్రీనివాస్,గుర్తింపు సంఘం నాయకులు వై రామ్ గోపాల్, రామ నరసయ్య,ప్రాతినిధ్య సంఘ నాయకులు వత్సవాయి కృష్ణంరాజు, గట్టయ్య,సింగరేణి సేవా సమితి సభ్యులు యస్ డి నా సర్ పాషా, నాయకులు టీ వీ వి ప్రసాద్, సేవా సభ్యులు జమీలా బేగం, సంధ్య,మాధవి, శోభా, విజయ, రేణుక, ఖత్తార్, రాయుడు సత్యవతి,రమ, ఉమా, కనకలక్ష్మి, కళ్యాణి, బి సత్యవతి, మాధురి, నాగలక్ష్మి, కౌసల్య, ఎం.లక్ష్మి ,ఎం సత్యవతి ,విశాల, కుమారి, ఎం మాధురి, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

# ఆశ్రమ పాఠశాల టీచర్స్ సమస్యలను పరిష్కారం చేయాలి.



- కాంటాక్ట్ టీచర్ ని పర్మనెంట్ చేయాలి.
- గత ఆరు నెలల నుండి పెండింగ్లో ఉన్న జీతాలను విడుదల చేయాలి.
- ఆశ్రమ పాఠశాల కాంట్రాక్ట్ టీచర్లకి ఉద్యోగ భద్రత కల్పించాలి.
- రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించాలి
- విద్యా శాఖ కి గిరిజన శాఖకి మంత్రులని నియమించాలి.
- ఆశ్రమ పాఠశాల టీచర్స్ చేస్తున్న సమ్మెకు పూర్తి మద్దతు. పి డి ఎస్ యు.
- మునిగేలా శివ ప్రశాంత్ పి డి ఎస్ యు భద్రాచలం డివిజన కార్యదర్శి.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 23,** భద్రాచలం పట్టణంలో ఐటిడిఏ ఆఫీస్ ముందు ఆశ్రమ పాఠశాల కాంట్రాక్ట్ టీచర్లు రాష్ట్రవ్యాప్తంగా చేస్తున్న సమ్మెకు మద్దతు తెలియజేసిన. పి డి ఎస్ యు డివిజన్ కార్యదర్శి మునిగేలా శివ ప్రశాంత్ ఈ సందర్భంగా మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా వ్యవస్థని నాశనం చేసిందని విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంలో అలాగే టీచర్స్ కి జీతభత్యాలు ఇచ్చే దాంట్లో రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం. చెందాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఏజెన్సీ జిల్లాల్లో పేద విద్యార్థుల కు నాణ్యమైన విద్య అందరి అందించడం లో ముందుండే కాంట్రాక్ట్ టీచర్లకు గత ఆరు నెలల నుండి జీతాలు ఇవ్వకుండా అనేక ఇబ్బందులు పెడుతున్నారని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు అధికారంలో రాకముందు హామీలు ఇచ్చి గద్దెనెక్కి తర్వాత హామీలను నెరవేర్చే దాంట్లో ముందు ఉండకుండా టీచర్లను ఇబ్బందులు పెడుతున్నారని ఆయన తెలిపారు. ఆశ్రమ పాఠశాల కాంట్రాక్ట్ టీచర్లని పర్మినెంట్ చేయాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినప్పటికీ సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని చెప్పిన. రాష్ట్ర ప్రభుత్వాలు వాటిని అమలు చేయకుండా టీచర్ల ని ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇప్పటివరకు విద్యాశాఖ మంత్రి లేకపోవడం. గిరిజన శాఖ మంత్రిని నియమించక పోవడం. దుర్మార్గమై నటువంటి చర్యని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 2100 మంది కాంట్రాక్ట్ టీచర్స్ పనిచేస్తున్న వారి ఉద్యోగ భద్రత జీతభత్యాలు ఏమాత్రం పట్టించుకోకుండా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గత నాలుగు రోజుల నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆశ్రమ పాఠశాల టీచర్స్ సమ్మె చేస్తున్నారు. చదువులు లేక విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని ఇప్పుడు యూనిట్ టెస్ట్ లు ఎగ్జామ్స్ ఉన్నప్పటికీ చదువులు లేక ఎగ్జామ్ ఎలా రాయా లో తెలియక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి. ఆశ్రమ పాఠశాల కాంట్రాక్ట్ టీచర్స్ వారితో చర్చలు చేసి వల సమస్యలు పరిష్కారం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కారం చేయని ఎడల పి డి ఎస్ యు ఆధ్వర్యంలో ఆశ్రమ పాఠశాల విద్యార్థుల్ని కూడగట్టి రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలు రాస్తారోకోలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# అక్షర ప్రస్థానం అంకితం



**సికే న్యూస్ వాజేడు మండల ప్రతినిధి షేక్ రహీమ్ :** వాజేడు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల తెలుగు ఉపన్యాసకుడు, ప్రముఖ రచయిత, విమర్శకుడు, డా అమ్మిన శ్రీనివాసరాజు వ్రాసిన 10వ పుస్తకం "అక్షర ప్రస్థానం" సంపాదకీయ సంపుటిని తన గురువు, ప్రముఖ అనువాద రచయిత ఎల్లటి తిరుపతి రెడ్డి కి అంకితం చేసారు,

ఈ సందర్భంగా పుస్తక రచయిత మాట్లాడుతూ విద్య, సామాజికపరమైన అంశాలపై రాసిన 93 సంపాదకీయాల ఈ సంపుటిలో నేటి విద్యా వ్యవస్థ తీరుతెన్నులను ఆవిష్కరించడం జరిగిందని అన్నారు,

పుస్తక స్వీకర్త తిరుపతి రెడ్డి మాట్లాడుతూ.. నేటి తరం విద్యావేత్త లంతా విధిగా చదవాల్సిన ఈ అమూల్యమైన పుస్తకం తాను అంకితం పొందటం తన అదృష్టంగా పేర్కొన్నారు, మారుమూల గ్రామీణ ప్రాంతంలో జన్మించి అంచలంచెలుగా ఎదుగుతున్న రాజు కృషి నేటితరం యువ రచయితలందరికీ ఆదర్శం అని ఆయన అన్నారు.

# కెజిబివి సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులు, ఆశ్రమ పాఠశాలల్లో సీఆర్టీ ల సమస్యలు పరిష్కారించాలి

- బి వీరభద్రం, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి



**సీకే న్యూస్, పినపాక నియోజకవర్గం డిసెంబర్ 23,** బారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ), మణుగూరు మండలం ముఖ్య కార్యకర్తల విస్తృత సమావేశం స్థానిక శ్రామిక భవన్ లో నిర్వహించారు. మండల అధ్యక్షులు ఎస్ కే వాహీద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బి వీరభద్రం ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు, రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్స్, రీయంబర్స్మెంట్ బకాయిలు తక్షణమే విడుదల చేయాలని, కెజిబివిలలో పనిచేస్తున్న సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులకు, ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న సీఆర్టీ ఉద్యోగులు చేస్తున్న సమ్మెకు ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు తెలిజేస్తుందని అన్నారు. తక్షణమే తమ న్యాయమైన డిమాండ్స్ పరిష్కారించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక సదుపాయాలు కల్పించాలని, ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని, పాఠశాలల్లో స్కావెంజర్ పోస్టులు భర్తీ చేయాలని కోరారు. మండలంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల్లో మౌళిక సదుపాయాలు కల్పించాలని కోరారు.

**మణుగూరు మండల నూతన కమిటీ ఎన్నిక**

ఎస్ఎఫ్ఐ మణుగూరు మండలం నూతన కమిటీ 21 మందితో ఎన్నికైంది, కమిటీ అధ్యక్షులుగా ఎస్ కే వాహీద్, కార్యదర్శిగా జశ్వంత్ 9 మందితో కార్యదర్శివర్గం ఎన్నుకున్నారు. మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో మండల విద్యారంగ అభివృద్ధికి చెందిన పలు తీర్మానాలు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో రవి, బాల నరసింహా, కుమార్, అక్షయ, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి సెంట్రల్ వర్క్ షాప్ సొసైటీ ఎన్నికల్లో టి బి జి కే ఎస్ అభ్యర్థి విజయకేతనం.

- వేముల శైలేష్ కిరణ్ డైరెక్టర్ గా ఎన్నిక.
- విజేత ను అభినందించిన ఎం.పీ వద్దిరాజు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),డిసెంబర్ 23,** సింగరేణికి చెందిన కొత్తగూడెం కార్పొరేట్ ఏరియాలోని సెంట్రల్ వర్క్ షాప్ ఉద్యోగుల సహకార పొదుపు సంఘం ఎన్నికలు సోమవారం జరిగాయి. హెూరా హెూరీగా జరిగిన ఈ ఎన్నికల్లో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టి బి జి కే ఎస్) అభ్యర్థిగా వేముల శైలేష్ కిరణ్ పోటీలో నిలిచారు. అందరి అంచనాలకు మించి ఎన్నికల్లో టి బి జి కే ఎస్ అభ్యర్థి అత్యధిక మెజార్టీతో సొసైటీ డైరెక్టర్ గా ఎన్నికయ్యారు. వర్క్ షాప్ క్రెడిట్ సొసైటీ డైరెక్టర్ గా ఎన్నిక్కై గులాబీ జెండా ను రెపరెప లాడించిన శైలేష్ కిరణ్ ను రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర అభినందించారు. ఉద్యోగుల నమ్మకాన్ని నిలబెట్టుకు నేలా వారికి సొసైటీ ద్వారా మెరుగైన సేవలు అందించాలని ఎంపీ రవిచంద్ర కోరారు.

# రాష్ట్ర స్థాయి గౌడ జన హక్కుల పోరాట సమితి సమావేశం




**డిసెంబర్ 23,( సీ కే న్యూస్)** మెదక్ జిల్లా చేగుంట మండలం కర్ణాల్ పల్లి గ్రామం లో గౌడ్ హక్కుల పోరాట సమితి రాష్ట్ర జనరల్ సెక్రటరీ రాగుల సిద్దిరాములు గౌడ్ అధ్యక్షతన రాష్ట్ర సమావేశం ఏర్పాటు చేసారు, ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రానున్న స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్ అనుకూలించిన గ్రామాలలో పోటీచేయాలని, మరియు ఎక్సైజ్ శాఖ వారు మన గౌడ కులస్తులను చిన్న చూపు చూస్తున్నారని ఇప్పటికైనా అధికారులు తమ ధోరణి మార్చుకోవాలని అన్నారు, ఈ కార్యక్రమం రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ కొండా పురం బాలరాజ్ గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముత్యం నర్సిములు గౌడ్, రాష్ట్ర ట్రెజ రర్ బాలేషం గౌడ్, జాతీయ వర్కింగ్ ప్రసిడెంట్ బాలాగోని రేక గౌడ్,రాష్ట్ర కార్యదర్శి కిషన్ గౌడ్, రాష్ట్ర ప్రచారాకార్యదర్శి సింగితా నర్సాగౌడ్, కామారెడ్డి జిల్లా అధ్యక్షులు కొండగొని రవీందర్ గౌడ్, మెదక్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి సాయి గౌడ్, రాష్ట్ర మహిళ కార్యదర్శి బుచ్చ%శీ%గారి భాగ్యలక్ష్మి,రాష్ట్ర నాయకులు అకుల మల్లేశం గౌడ్,చేగుంట మండల గౌడ్ సంఘము అధ్యక్షులు మారబోయిన స్వామి గౌడ్, వివిధ గ్రామాల అధ్యక్షులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# వలస ఆదివాసీలకు ఎస్టీ సర్టిఫికెట్ ఇవ్వాలి....!

- అర్హులైన గిరిజనులందరికీ పోడు పట్టాలు ఇచ్చి త్రీఫేస్ విద్యుత్ సౌకర్యం కల్పించాలి.
- తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో భారీ ర్యాలీ.
- ఐటీడీఏ ఎదుట నిరసన...
- మెమోరాండం అందజేసిన తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 23,** వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో నివసిస్తున్న ఆదివాసీ లందరికీ ఆంక్షలు లేని షెడ్యూల్ తెగ కుల ధ్రువీకరణ పత్రాలను ఇవ్వాలని అదేవిధంగా గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడు భూములకు పట్టాలి ఇచ్చి "త్రీ " ఫేస్ విద్యుత్ సౌకర్యం కల్పించాలని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జాతీయ నాయకులు మాజీ ఎంపీ మీడియం బాబురావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక సిపిఐ ఎం పార్టీ కార్యాలయం నుండి భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించి పలు షరతులతో కూడిన మెమోరాండం ను ఐటీడీఏ కార్యాలయంలో ఆస్వాదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవనోపాధి కోసం చతిస్గడ్ ప్రాంతం నుండి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు వచ్చి 50 ఏళ్లగా దండకారణ్యంలో ఎటువంటి వసతులు లేకుండా జీవనం సాగిస్తున్న వలస ఆదివాసీల పట్ల నాడు కేసీఆర్ ప్రభుత్వం నేడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం చవిటి తల్లి ప్రేమను వలగబోస్తున్నాయని ఆయన విమర్శించారు. భారత రాజ్యాంగం ప్రకారం భారత దేశంలో పుట్టిన ప్రతి ఒక్క వ్యక్తి ఏ రాష్ట్రంలోనైనా తాను జీవించే హక్కు ఉందని ఆయన గుర్తు చేశారు. సగటు మానవుడికి ఉండే హక్కులను పాలకులు తెలుసుకొని పాలించాల్సి ఉందని ఆయన హితవు పలికారు. చతిస్గడ్ లో ఉన్న కఠినమైన కొన్ని సమస్యల వలన 50 సంవత్సరాల క్రితం వచ్చి ఈ ప్రాంతంలో నివాసం ఉంటున్న ఆదివాసీలకు 2021 వరకు షెడ్యూల్ తెగ కుల ధ్రువీకరణ పత్రాలు ఇచ్చి ఇప్పుడు ఇవ్వకపోవడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కుట్ర ఉందని ఆయన విమర్శించారు. తమ సమస్య లు పరిష్కరించాలని గిరిజన జండా చేతిలో పట్టి పిల్లా జిల్లా తేడా లేకుండా చంటి పిల్లలతో సైతం వందలాదికి తరలివచ్చిన ఆదివాసి గిరిజనుల నినాదాలతో ఐటిడిఏ పరిసర ప్రాంతాలు దద్దరిల్లిపోగా వలస ఆదివాసీల సమస్యలు పరిష్కారం ఇచ్చే అంతవరకు ఉద్యమాన్ని వీడేది లేదని నాయకులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు సున్నం గంగ మడివి రమేష్ గౌరీ నాగేశ్వర రావు కొమరం కాంతారావు ఉప గోవర్ధన్ కారం నరేష్ కొమరం చంటి దొడ్డి హరి నాగవర్మ బాబురావు కోసం లక్ష్మయ్య పోడియం పవన్ సిఐటియు నాయకులు ఎంబీ నర్సారెడ్డి వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు గడ్డం స్వామి కనితి సీత కూసుం లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# హాస్టల్ డైలీ వేజ్ వర్కర్స్ పెండింగ్ వేతనాలను విడుదల చేయాలి.

- సిఐటియు కన్వీనర్ ఎంబి నర్సారెడ్డి.
- సిఐటియు ఆధ్వర్యంలో డిడి టిడబ్ల్యు కి వినతి పత్రం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 23,** గిరిజన ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న డైలీ వేజ్ కాంట్రాక్ట్ వర్కర్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని సిఐటియు భద్రాచలం పట్టణ కన్వీనర్ ఎంబి నర్సారెడ్డి డిమాండ్ చేశారు. ఐదు నెలలుగా పెండింగ్లో ఉన్న వేతనాలను విడుదల చేయాలని సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో ఐటిడిఏ అధికారిని డిడి ట్రైబల్ వెల్ఫేర్ మణమ్మ కి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఎం.బి నర్సారెడ్డి ,మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా కార్మికుల జీవితాలతో ఆటలాడుతున్నారని విమర్శించారు, గతంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం అయినా ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అయినా ఒకే బాటలో నడుస్తున్నాయని ఆరోపించారు. పాలకుల విధానాలతో కాంట్రాక్ట్ కార్మికులకు ఒరిగినది ఏమీ లేదని స్పష్టమవుతుందని అన్నారు. గత ఐదు నెలలుగా వేతనాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్న గిరిజన కార్మికులను ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఇది సరైన విధానం కాదని అన్నారు. చాలీచాలని వేతనాలతో కాంట్రాక్ట్ కార్మికులు ఒక నెల జీతం లేకపోయినా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితులలో ఐదు నెలలుగా వే త నాలు ఇవ్వకపోవడం దారుణమని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు ప్రభుత్వ ప్రజా ప్రతినిధులు వెంటనే కార్మికుల పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని లేనియెడల భవిష్యత్తులో సిఐటియు ఆధ్వర్యంలో సమ్మెకు దిగటానికి కూడా వెనకాడమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు గడ్డం స్వామి, ఎన్ నాగరాజు, సంఘం నాయకులు హరిలాల్, మంగమ్మ, ఈశ్వర్, సుబ్బయ్య, సావిత్రి, నాగమణి, తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా క్రిస్మస్ జన్మదిన శుభాకాంక్షలు తెలుపుకున్న క్రిస్మస్ సోదరులు.

- వేముల రవీందర్ ఆధ్వర్యంలో.
- ముఖ్య అతిధులు డిప్యూటీ ఎమ్మార్వో... ఆర్ఐ.



**సీకే. న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు డిసెంబర్ 24.**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రం. సాయి గణేష్ ఫంక్షన్ హాల్ లో.వలిగొండ మండల పరిధిలోని క్రైస్తవ సోదరులు. పాస్టర్లు పాల్గొన్నారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి.భోనగిరి ఎమ్మెల్యే కుంభం కుమార్ రెడ్డికి. క్రిస్మస్ వేడుక సందర్భంగా. కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ ముఖ్య అతిధులు డిప్యూటీ ఎమ్మార్వో పుష్ప. ఆర్ఐ మనోహర్ . క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. అధికారులను. పాస్టర్లు. శాలువాతో సన్మానం చేశారు. క్రిస్మస్ వేడుకలో పాస్టర్లు పరిశుద్ధ రావు. రవీందర్.బాలరాజు. సాయిమన్.భీమేష్కాల్. ఆనంద్ రావు.పౌల్. రోమన్.జాన్. ఫాదర్ ఆందోని. వరకు.

# సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాల పెంపు పై అసెంబ్లీలో చర్చకు చొరవ చూపినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ !

పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు కి కాంట్రాక్ట్ కార్మికుల ఆత్మీయ సత్కారం



**సి కె న్యూస్, పినపాక నియోజకవర్గం డిసెంబర్ 23,**సింగరేణి వ్యాప్తంగా వివిధ గనులు డిపార్ట్మెంట్ లలో పనిచేస్తున్న ముప్పయి వేలమంది కాంట్రాక్ట్ కార్మికులకు, ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు, ఓబి వర్కర్లకు సంబంధించి తెలంగాణ అసెంబ్లీ శీతాకాలపు సమావేశాలలో గత మంగళవారం నాడు సమస్యను అసెంబ్లీ దృష్టికి తీసుకురావడంతో పాటు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కూడా ప్రత్యేకించి కలిసి వినతి పత్రం అందజేయడం పట్ల మణుగూరు ఏరియా కాంట్రాక్ట్ కార్మికుల తరఫున ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లుని కాంట్రాక్ట్ కార్మికులు శాలువాతో ఆత్మీయంగా సత్కరించారు. బుద్దిస్ట్ సంఘం ఆధ్వర్యంలో గౌతమ బుద్ధుని చిత్రపటాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గోదావరిలోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి యస్ డి నా సర్ పాషా మాట్లాడుతూ ... వీలైనంత త్వరగా రాష్ట్ర ప్రభుత్వ జీవో ద్వారా వేతనాలు పెంచడం లేదా హై పవర్ కమిటీ వేతనాల అమలుకు రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి యాజమాన్యానికి ఆదేశాలు జారీ చేసేంతవరకు మీరు మరింత స్ఫూర్తి దాయకంగా ఈ సమస్య పరిష్కారానికి మరింతగా కృషి చేయాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. పలు సమస్యలపై పాయం వెంకటేశ్వర్లుకి వినతిపత్రం అందజేశారు. కాంట్రాక్ట్ వర్కర్ల, ఓబి వర్కర్ల, ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల, ప్రైవేటు వాహన డ్రైవర్ల మరియు సోలార్ విద్యుత్ ప్లాంట్ కాంట్రాక్ట్ కార్మికుల సంక్షేమానికి సంబంధించి కూడా ఈ క్రింది సమస్యలు పరిష్కరించాలని ఆయన ఎమ్మెల్యేని కోరారు. సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు హై పవర్ కమిటీ వేతనాలు లేదా రాష్ట్ర ప్రభుత్వ జీవో అమలు చేసి వేతనాలు పెంచాలి,సింగరేణిలో అమలవుతున్న అమానవీయ పెనాల్టీ రద్దుకు తగు చర్యలు చేపట్టాలి,సింగరేణి సివిల్ సెక్యూరిటీ, పర్చేజ్ ఓబి విభాగాలలో నిర్వాసితులకు, ప్రభావిత గ్రామాల నిరుద్యోగులకు డిపెండెంట్ లకు మరియు స్థానికులకు ఎనభై శాతం ఉపాధి కల్పించాలి, ఖాళీగా ఉన్న సింగరేణి క్వార్టర్లను సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు, ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులకు ప్రైవేటు వాహన డ్రైవర్లకు ఓబి వర్కర్లకు కేటాయించాలి.అన్ని విభాగల సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు ప్రైవేటు సెక్యూరిటీ కార్డులకు వాహన డ్రైవర్లకు ఓబి వర్కర్లకు వారి కుటుంబ సభ్యులకు ఐఎస్ఐ వైద్య సేవలు వర్తింప చేయాలి ప్రమాద బీమా బయట ప్రమాదాలకు భీమా పథకాలు అమలు చేయాలి.సింగరేణిలో కూడా ఉచిత వైద్యం వారి పిల్లలకు ఉచిత విద్య అందజేయాలని, విభాగాల కాంట్రాక్ట్ వర్కర్లకు ప్రతినెల ఏడవ తేదీలోగా వేతనాల చెల్లింపుకు చర్యలు చేపట్టాలి, అర్హులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని, సింగరేణి సోలార్ విద్యుత్ ప్లాంట్ కాంటాక్ట్ కార్మికులను సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్లుగా గుర్తించాలి ప్రత్యేక ప్రోత్సాహక బహుమతి ఐదు వేల రూపాయలు చెల్లించాలి, సెంట్రల్ జీవో ప్రకారం వేతనాలు చెల్లించాలి ,సంక్షేమ పథకాలు వర్తింప చేయాలి ఎమ్మెల్యే తమ అనుభూతిని వ్యక్తం చేస్తూ కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచే వరకు శక్తివంతం లేకుండా కృషి చేస్తారని ఆయన కాంటాక్ట్ కార్మికుల హర్షద్వారాల మధ్య ప్రకటించారు. ఇతర సంక్షేమ పథకాలు కూడా వర్తించే విధంగా చూస్తారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు మిడిదొడ్ల నాగేశ్వరరావు, ఆంగోత్ మంగీలాల్, నల్లా రమేష్, సాధన పల్లి రవి, వై సంజీవరావు, పి వెంకటేశ్వర్లు, టి రాములు, కృష్ణ, జి శ్రీనివాస్, జె నాగయ్య, యు శివరామకృష్ణ, కే నాగేశ్వరరావు, కే గురుమూర్తి, జీ తులసి, కే రమణ ఎస్ లక్ష్మి, ఎస్ నళిని, టి మౌనిక, వి లక్ష్మి, ఎం సమ్మక్క, బి విజయ కుమారి, రాజేశ్వరి, కౌసల్య, జయకుమారి, ఎస్ వసంత, కె సడాలు,జి మోహన్,నాగమణి,పి రేణుక, చంటి, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ సమావేశం లో పాల్గొన్న ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),డిసెంబర్ 23,** తెలంగాణ ప్రజా ప్రభుత్వ పాలనలో భాగంగా ములుగు జిల్లా అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా కలెక్టర్ వారి కార్యాలయం వేదికగా జరిగిన "ములుగు జిల్లా అభివృద్ధి పర్యవేక్షణ కమిటీ" ( దిశా) సమావేశాని కి ప్రాతినిధ్యం వహించిన గౌరవ మంత్రులు, ఎంపీ, అధికారుల సమన్వయ సమీక్షా సమావేశం సదస్సులో పాల్గొన్న భద్రాచలం నియోజకవర్గ శాసనసభ్యులు తెల్లం వెంకటరావు.

ఈ సమావేశంలో గౌరవ మంత్రులు,పార్లమెంట్ సభ్యులు, జిల్లా సంబధిత అధికారులు, దిశా కమిటీ ప్రతిజినిధులు, పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సెయింట్ జోసెఫ్ హై స్కూల్ లో సెమీ క్రిస్మస్ వేడుకలు




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్ ), డిసెంబర్ 23,** చింతపల్లి మండలంలోని ధన్ బాద్ పంచాయతి లో ఉన్న సెయింట్ జోసెఫ్స్ హై స్కూల్లో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించబడింది.ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా రెవరెండ్ ఫాదర్ బట్టు జయరాజ్, ప్రిన్సిపాల్ బ్రదర్ రాజశేఖర్ రెడ్డి వైస్ ప్రిన్సిపల్ బ్రదర్ జార్జి రెడ్డి బ్రదర్ అభిలాష్ విచ్చేశారు.అనంతరం విద్యార్థిని విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. ఎల్కేజీ, యూకేజీ తరగతులకు నిర్వహించిన క్రీడల్లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు . ఎస్ ఓ ఏ సి హెచ్
హైదరాబాదులోని పంజాగుట్ట అందుల సొసైటీ ఆధ్వర్యంలో వృద్ధ ఆశ్రమం కోసం వీరికి ఆర్థిక సేకరణ భాగంగా సెయింట్ జోసెఫ్ హై స్కూల్ యాజమాన్యాన్ని ఆశ్రయించారు.స్కూల్ యాజమాన్యం ఆర్థిక సేకరణలో ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులను ఒకటవ తరగతి నుండి పదవ తరగతి విద్యార్థులు విద్యార్థులు భాగస్వామ్యం చేసి 3,00,000 ( అక్షరాల 3 లక్షల రూపాయలు) స్కూల్ తరఫునుండి ఎస్ ఓ ఏ సి హెచ్ అందుల సొసైటీ వారికి నగదు పాఠశాల ఆవరణంలో అందజేశారు. ఇంత మొత్తం ఆర్థిక సేకరణలో సహాయ సహకారాలు అందించిన విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులకు వారి బంధు మిత్రులకు స్కూల్ యాజమాన్యం ఎస్ ఓ ఏ సి హెచ్ అందుల సొసైటీ వారు అభినందన తెలిపారు. క్రిస్మస్ సందర్భంగా స్కూల్ ఆధ్వర్యంలో 200 బెడ్ షీట్స్ రోడ్డు పక్కన ఉన్న అనాధ వృద్ధులకు పంపిణీ చేస్తామని ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ తెలియపరిచారు. ఈ కార్యక్రమానికి స్కూల్ ప్రిన్సిపాల్ బ్రదర్ రాజశేఖర్ రెడ్డి వైస్ ప్రిన్సిపల్ బ్రదర్ జార్జి రెడ్డి బ్రదర్ అభిలాష్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

# విస్తృత వాహన తనిఖీలు..!

- నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తప్పవు....!!
- సీ.ఐ అశోక్ రెడ్డి.



**సి కె న్యూస్, పినపాక నియోజకవర్గం డిసెంబర్ 23,**అశ్వాపురం మండలం బిజీ కొత్తూరు వద్ద సి.ఐ అశోక్ రెడ్డి తన సిబ్బందితో విస్తృతంగా వాహన తనిఖీలు చేపట్టారు. వాహనాలు తనిఖీలు చేస్తూ రోడ్డు భద్రతా నియమాలు ఉల్లంఘించిన వారికి జరిమానాలు విధించారు. ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. హెల్మెట్ ధారణ, సీట్ బెల్ట్ ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ట్రిపుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్, మద్యం సేవించి వాహనాలు నడిపే వారికి డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# కేచుపల్లి. టు. మొగిలిపాకకు.బీటీ రోడ్డు కోసం నిధులు కేటాయించిన ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు..

సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మామిడి సత్తిరెడ్డి.

**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు డిసెంబరు 24.**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని మొగిలిపాక గ్రామంలో మండల కోర్ కమిటీ సభ్యులు మామిడి సత్తిరెడ్డి. గ్రామ శాఖ అధ్యక్షులు పబ్బు ఎల్లయ్య గౌడ్ మీడియాతో మాట్లాడుతూ.

కెర్చుపెల్లి నుండి మొగిలిపాక కు వెళ్లే లి%శీ%కు రోడ్డు.రెండు కోట్ల రూపాయలు కేటాయించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి. మంత్రి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినారు. ఈ రోడ్డు కోసం గత పాలకులు పట్టించుకోలేదు. 20 సంవత్సరాల నుండి రెండు గ్రామాల ప్రజలు ఎదురు చూసినారు. కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే . గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులము. వెళ్లి కలిసినాము.

రోడ్డు గురించి చెప్పిన వెంటనే ఆయన స్పందించి. నిధులు కేటాయించినారు..

అని ఈ సందర్భంగామీడియా ద్వారా గ్రామస్తులు తెలిపినారు. ఈ కార్యక్రమంలో ఇందిరామ కమిటీ సభ్యులు. మరియు మరల మల్లయ్య వ్యాస నిశాకర్ రెడ్డి. జక్క నరసింహారెడ్డి. జెడిగే వెంకన్న. ఉక్కుర్తి బిక్షం. జయసింహారెడ్డి.మార్లా నరసింహ మర్ల సత్తయ్య.రాంబాబు పాల్గొన్నారు.



## ఘనంగా జాతీయ గణిత దినోత్సవం ....





పెబ్బేరు సెప్టెంబర్/ 23 (సి కే న్యూస్)గణిత దినోత్సవం గుమ్మడం గ్రామం జెడ్ పి హెచ్ పాఠశాలలో గణిత శాస్త్రవేత్త శ్రీనివాస్ రామానుజన్ పుట్టినరోజు సంధర్భంగా ఘనంగా జరిగింది.రామానుజన్ గొప్పదనాన్ని విద్యార్థులకు తెలియజేసి. గణిత ఉపాధ్యాయులు కె చంద్రశేఖర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు వి నరసింహ రావు వీరికి సన్మానం చేయడం జరిగింది. మరియు విద్యార్థులకు గణితంలో పోటీలు నిర్వహించి గెలుపొందినవారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యలు బృందం పాల్గొన్నారు...

## ఆలయ సన్నిధిలో స్పటిక లింగానికి అభిషేకం.

**శివపార్వతుల జోడు సేవ.**





సికే న్యూస్ డిసెంబర్. 23:యాదగిరిగుట్ట, యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దివ్య సన్నిధిలో జరిగిన నిత్య పూజలలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. కొండపైన అనుబంధాలయమైన పర్వత వర్ధిని సమేత రామలింగేశ్వర స్వామి శివాలయంలో స్వామివారికి నిత్య ఆరాధన పూజల అనంతరం రామలింగేశ్వర స్వామికి ప్రీతికరమైన సోమవారం ప్రత్యేకంగా అభిషేకం అర్చన రుద్ర హోమం వైభవంగా ఆలయ అర్చకులు నిర్వహించారు. సోమవారం సాయంత్రం శివపార్వతులకు జోడు సేవను వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు నరసింహమూర్తి, శ్రీనివాస్ శర్మ,ఆలయ ఇంచార్జ్ కేఎల్ చారి, రాజేందర్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి సంస్థ లో ప్రత్యక్ష నియామకాల పద్ధతిలో ఇటీవల నియామకం.

- మేనేజ్మెంట్ ట్రైనీ ( ఎఫ్,ఏ) లను అభినంధించిన సంస్థ ఛైర్మన్, మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),డిసెంబర్ 23,
సోమవారమున సింగరేణి ప్రధాన కార్యాలయము లోని సి,ఎం.డి ఛాంబర్ నందు ఇటీవల ప్రత్యక్ష నియామకాల పద్ధతిలో నియామకం అయిన మేనేజ్మెంట్ ట్రైనీ( ఎఫ్, ఏ) లను సింగరేణి సంస్థ ఛైర్మన్, మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్, ఐఆర్ఎస్ అబినంధించారు. ఈ సంధర్భముగా ఛైర్మన్ %ఴ% మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్, మాట్లాడుతూ 135 సంవత్సరాల ఘన చరిత్ర గల సింగరేణి సంస్థలో ఉద్యోగం సంపాదించటం చాలా గొప్ప వరం అని, నూతనముగా నియామకమైన అందరూ నిబద్ధ తో పని చేస్తూ సంస్థ పురోగభివృద్ధి కి తోడ్పడలాని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఛైర్మన్ %ఴ% మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్, తో పాటు డైరక్టర్ (పి,పి), పా జి.వేంకటేశ్వర రెడ్డి , జిఎం(ఎఫ్%ఴ%ఏ) ఎం.సుబ్బా రావు, జిఎం(సిపిపి) ఏ.మనోహర్, డిజిఎం(ఎఫ్,ఏ) జి.కొమరయ్య మేనేజ్మెంట్ ట్రైనీ( ఎఫ్,ఏ) లను పాల్గొన్నారు.

# కొత్తగూడెం ఏరియాలో ఘనంగా 136 వ సింగరేణి దినోత్సవ వేడుకలు.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),డిసెంబర్ 23, కొత్తగూడెం ఏరియా జిఎం కార్యాలయ ఆవరణలో సింగరేణి జెండా ఎగరవేశారు., తదుపరి రుద్రంపూర్ మార్కెట్ ఏరియాలోని అమరవీరుల స్థూపం నుండి ప్రగతి వనం వరకు సింగరేణి రన్ నిర్వహించి, ప్రగతి వనం నందు సింగరేణి జెండా ఎగరవేసి, ప్రగతి వనం నందు ఏర్పాటు చేయబడిన వివిధ రకములైన 8 స్టాల్స్ ను ప్రారంబించారు. సాయంత్రం 7.30 గంటలకు రుద్రంపూర్ ప్రగతివనం నందు నిర్వహించిన సింగరేణి దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు హాజరైనారు వీరితో పాటు కొత్తగూడెం ఏరియా ఏఐటియూసి అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రెటరీ జె. గట్టయ్య, ఐఎన్టియూసి వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్ అధికారుల సంఘం ప్రెసిడెంట్ ఎం.వి. నరసింహ రావు హాజరు అయ్యారు. ముందుగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు కొత్తగూడెం సేవ అధ్యక్షురాలు ఇతర అధికారుల తో కలసి జ్యోతి ప్రజ్వలన చేసి సింగరేణి దినోత్సవ వేడుకలకను ప్రారంబించారు. ఈ జ్యోతి ప్రజ్వలన కార్యక్రమములో కొత్తగూడెం ఏరియా ఏఐటియూసి అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రెటరీ జె. గట్టయ్య, ఐ ఎన్ టి యూ సి వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్ అధికారుల సంఘం ప్రెసిడెంట్ ఎం.వి. నరసింహ రావు, సేవా అధ్యక్షురాలు. జి. మధుర వాణి షాలేం రాజు , ఎస్. ఓ. టు జి. ఎం. జి వి. కోటి రెడ్డి, ఏరియా ఇంజనేర్ కే. సూర్య నారాయణ రాజు, ఎ.జి.ఎం (సివిల్) సి. హెచ్. రామకృష్ణ, డి.జి.ఎం (పర్సనల్) బి. శివ కేశవ రావు, సేవ సెక్రెటరీలు పాల్గొన్నారు. ఈ సందర్భముగా తమ విధులలో అత్యంత ప్రతిభ కనబరిచిన ఉత్తమ అధికారి కాటగిరిలో అలుగొలు ప్రదీప్ కుమార్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సి.హెచ్. దుర్గా ప్రసాద రెడ్డి, డి.వై. ఎస్.ఈ. (ఎస్.ఎం. ఎం.సి), జె.వి.ఆర్.ఓ.సి.%××% ఉత్తమ ఎన్.సి.డబల్యు కాటగిరిలో ఆశిలేటి చెన్నకేశ్వర రావు, ఫోరే మెన్, జె.వి.ఆర్.ఓ.సి.%××%, దొడ్డిపల్లి రమేష్ , శాంప్లింగ్ మజ్దూర్, జె.వి.ఆర్. సి.హెచ్.పి లను ఎం. షాలేం రాజు శాలువా జ్ఞాపికలతో సత్కరించారు. తరువాత ఈ సింగరేణి దినోత్సవ వేడుకలలో వివిధ సంస్కృతిక కార్యక్రమాలు అయినటువంటి ఫోక్ డ్యాన్స్, మిమిక్రీ, మ్యాజిక్ షో డ్యాన్స్ ప్రోగ్రాం, సింగరేణి కళాకారులచే వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను అలరించాయి. అనంతరం పోటీలలో గెలుపొందిన వారికి బహుమతి ప్రదానం జరిగింది. ఈ సందర్బంగా జిఎం ఎం. షాలేం రాజు మాట్లాడుతూ సింగరేణి దినోత్సవ వేడుకలను జరుపుకోవడం ఎంతో ఆనందదాయకంగా ఉన్నదని, సింగరేణి సంస్థ నూతన టెక్నాలజీ తో ముందుకు కొనసాగుతూ, నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించడం జరుగుతుందన్నారు. ఇందుకు సహకరిస్తున్న అధికారులను, కార్మికులను, యూనియన్ నాయకులను, కాంట్రాక్ట్ కార్మికులను వారు అభినందించారు. 136 ఏళ్ల సింగరేణి చరిత్రలో ఎన్నో మైలురాళ్ళు సాధించారు. అదే విధంగా ఎన్నో సవాళ్ళను ఎదుర్కొని సోమవారం మన రాష్ట్రములో అతిపెద్ద ప్రభుత్వరంగ సంస్థగా, అంతే కాకుండా ఇతర ప్రభుత్వరంగ సంస్థలకు మార్గదర్శకంగా ఉండడం చాలా సంతోషకరం అని అన్నారు. ఈ సంస్థలో పని చేస్తున్న మనమందరము ఎంతో గర్వించదగ్గ విషయమన్నారు. కనుక సింగరేణి ఆవిర్భావ దినోత్సవం ఎంతో వైభవంగా జరుపుకోవడం మన కర్తవ్య%శీ%గా గుర్తించాలన్నారు. రక్షణతో ఈ ఆర్థిక సంవత్సరంనకు కొత్తగూడెం ఏరియాకు నిర్దేశించిన 149.5 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిని సాధించాలని ఉద్బోధించినారు. ఈ ఆర్థిక సంవత్సరములో నేటి వరకు 95.40 (98% శాతం) లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిని సాధించామని తెలియజేసినారు. అలాగే తదుపరి లక్ష మైనటువంటి 54.1 లక్షల టన్నుల ఉత్పత్తిని 31.03.2024 నాటికి సాధించే దిశగా అందరూ కృషి చేయాలని తెలియచేసారు.ఈ కార్యక్రమములో కొత్తగూడెం ఏరియా జి.ఎం.తో పాటు కొత్తగూడెం ఏరియా కొత్తగూడెం ఏరియా ఏఐటియూసి అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రెటరీ జె. గట్టయ్య, ఐఎన్టియూసి వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్ అధికారుల సంఘం ప్రెసిడెంట్ ఎం.వి. నరసింహ రావు, సేవా అధ్యక్షురాలు జి. మధుర వాణి షాలేం రాజు , ఎస్. ఓ. టు జి. ఎం. జి వి. కోటి రెడ్డి, ఏరియా ఇంజనేర్ కే. సూర్యనారాయణ రాజు, ఎ.జి.ఎం (సివిల్) సి. హెచ్. రామకృష్ణ, డి.జి.ఎం (పర్సనల్) బి. శివ కేశవ రావు,జి.కె. ఓ.సి. పి.ఓ. రమేశ్, ఏజెంట్ రవీందర్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ ఎం. వేంకటేశ్వర రావు, డి.జి.ఎం. (పర్సనల్) బి. శివ కేశవ రావు, ఎన్. యోహన్, బి.మాధవ్, మదన్మోహన్, తోట సత్య నారాయణ, సీనియర్ పి.ఓ.లు మజ్జి మురళి, జి. సంఘమిత్ర, కే దేవదాస్, ఏరియా సెక్యూరిటి ఆఫీసర్ వి. శ్రీనివాస రావు, రుద్రంపూర్ డిస్పెన్సరీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎం. పరశు రాములు సేవ కొ-ఆర్డినేటర్ సి. హెచ్. సాగర్, అన్నీ మైన్స్, డిపార్ట్మెంట్స్ హెడ్స్, అధికారులు, సూపర్వైజర్స్, యూనియన్ నాయకులు, పిట్ సెక్రెటరీలు, సేవా సెక్రెటరీ అనిత, అధిక సంఖ్యలో ఉద్యోగులు, కార్మికులు మహిళలు పాల్గొన్నారు.

## బూర్గంపాడు మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం ముందు అమిత్ షా దిష్టిబొమ్మ దగ్ధం



సికే న్యూస్, బూర్గంపాడు, డిసెంబర్ 23,సిపిఎం పార్టీ బూర్గంపాడు మండల కమిటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ...
కేంద్ర హోంశాఖ మంత్రి అమీత్ షా అంబేద్కర్ పై పార్లమెంట్లో చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ బూర్గంపాడు మండల కేంద్రంలో దిష్టిబొమ్మని దాహనం చేయటం జరిగిందని అంబేద్కర్ రాజ్యాంగంలో అన్ని జాతులకు సమానత్వం ఉండాలని ప్రతి పౌరులకి హక్కు కల్పిస్తూ రాసిన రాజ్యాంగం అంబేద్కర్ ని అవమానించడం చాలా దారుణమని అన్నారు. ఇవాళ రిజర్వేషన్లు ఉండటంలో కేంద్రంలో ఉన్న బిజెపి మంత్రులు గాని ఎంపీలు గాని అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలో పొందుపరిచిన రిజర్వేషన్లు ద్వారా పార్లమెంట్ సభకు ప్రతి ఒక్కరూ ఎంపిక అయితున్నారని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు ఒక రిజర్వేషన్ ఉండటం వల్ల అలాంటి రిజర్వేషన్ లేకుండా చేయాలని చూస్తున్నా
బిజెపి ఎన్డీఏ ప్రభుత్వం అనేక కొత్రలతో రాజ్యాంగాన్ని లేకుండా చేయాలనే మన ధర్మ శాస్త్రాన్ని ముందుకు తీసుకురావాలని చూస్తున్నా బిజెపి అనేక కుట్రలు చేస్తున్నారని ఆర్ఎస్ఎస్ బజరంగ్దళ్ ఇతర బిజెపికి సంబంధించిన సంస్థలు రాజ్యాంగాన్నికి తోట్లు పోడుతున్న పరిస్థితి ఈ దేశంలో ఉన్న ప్రతి పౌరుడు తీవ్రంగా అమిషా వైఖరిని ఖండించాలని పార్లమెంటు నుండి బర్తరఫ్ చేయాలని అన్నారు.
ఈ దేశం కోసం ఈ సమాజం కోసం విద్య వైద్యం ప్రజల హక్కుల కోసం అంబేద్కర్ అనేక విషయాలను సంవత్సరాలు కష్టపడి అనేక ఇబ్బందులు పెట్టిన గాని ఈ దేశాన్ని రక్షించే విధంగా సామాన్యుడికి అందుబాటులో ఉండే విధంగా రిజర్వేషన్ రాజ్యాంగాన్ని రాసిన అంబేద్కర్ బిజెపి రాజ్యాంగాన్ని లేకుండా చెయ్యాలనే ప్రయత్నం చేస్తుందని బిజెపి ఇలాంటి మత ఘర్షణలు పెట్టే మత పార్టీలని ప్రజల నుంచి దూరంగా ఉంచాలని రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని సిపిఎం పార్టీ బూర్గంపాడు మండల కమిటీ కోరింది. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు పాపినేని సరోజన, పాండవుల రామనాథం, ఎస్ కె అబిదా, భయ్యా రాము, మాజీ జడ్పిటిసి భూపాల్ నరసింహారావు, పాపారావు, శ్రీను, వెంకయ్య, తదితరులు పాల్గొన్నారు

## మొగిలిపాక గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లపై సర్వే.

**సర్వేలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మామిడి సత్తిరెడ్డి.**

**గ్రామ శాఖ అధ్యక్షులు పబ్బు ఎల్లయ్య.**

సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు డిసెంబర్ 24.యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని మొగిలిపాక గ్రామంలో. ఈరోజు ఇందిరమ్మ ఇండ్ల సర్వే నిర్వహించడం జరిగింది.
ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ.స్పెషలాఫీసర్. మరియు వలిగొండ మండలం కోర్ కమిటీ సభ్యులు.మామిడి సత్తిరెడ్డి.కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పబ్బు ఎల్లయ్య



గౌడ్. ఇందిరమ్మ కమిటీ సభ్యులు. అంజిరెడ్డి. నరేందర్ చారి.పాపయ్య.యాస హంసలేఖ. మార్ల పుష్పలత. సర్వేలో పాల్గొని. మొగిలిపాక రాములు.మొగిలి పాక ఎల్లయ్య. వెలిశెట్టి సత్యనారాయణ .ఇంటికి వెళ్లి సర్వే నిర్వహించినారు.

## సింగరేణి పుట్టిన రోజు సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి లో రోగులకు పాలు పండ్లు బ్రెడ్ పంపిణీ

**ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రసిడెంట్ నాగెల్లి.**



సీకే న్యూస్, పినపాక నియోజకవర్గం డిసెంబర్ 23,తెలంగాణ రాష్ట్రానికి కొంగు బంగారం గా నిలుస్తున్న సింగరేణి సంస్థ డిసెంబర్ 23 నాడు ఆవిర్భావ దినోత్సవం జరుపుకుంటున్న సందర్భాన్ని పురస్కరించుకుని మణుగూరు ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రసిడెంట్ నాగెల్లి నేతృత్వంలో సోమవారం సాయంత్రం మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు, పాలు, బ్రెడ్ లు పంపిణీ చేశారు.. బొగ్గు గని చరిత్రలో 135 అనుభవం సింగరేణి గొడుగు కిందికి చేరి 104 ఏళ్లు గడుస్తున్న తరుణంలో సింగరేణి చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం సారథ్యంలో నేడు సింగరేణి అద్భుతమైన ప్రగతి సాధించడమే కాకుండా కార్మిక సంక్షేమంలో పరుగులు పెడుతుందని తెలిపారు. నిత్యం చిమ్మ చీకట్లో భూగర్భంలోకి వెళ్ళి ప్రకృతికీ విరుద్ధంగా పనులు చేస్తూ 4000 వేల పరిశ్రమలకు పైగా ఇంధనాన్ని అందిస్తున్న సింగరేణి కార్మిక యోధుల శ్రమను గుర్తించిన ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ మాత్రమె అని తెలిపారు కెసిఆర్ పాలన టి బి జి కె యస్ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సారథ్యంలో అనేక హక్కులు,సంక్షేమం సాధించడం జరిగిందని తెలిపారు. టి బి జి కె యస్ హయంలో సాధించిన సంక్షేమం, హక్కులే నేడు సింగరేణి నందు అమలు లో ఉండి నేడు కార్మికులు అనుభవిస్తుండడం అభినందనీయమైన హర్షించ విషయమని తెలిపారు. సింగరేణి పుట్టిన రోజు రోగులకు పాలు, పండ్లు, బ్రెడ్ లు అందించడం ఏంతో సంతృప్తిని ఇచ్చిందని తెలిపారు. సింగరేణి మరింత పురోగతి సాధించారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో నాయకులు ఇజ్రాయిల్, బంగారి పవన్ కుమార్, సింగర్ శ్రీనివాస్, నరేష్, డాక్టర్ నిఖిల్ తదితరులు పాల్గొన్నారు

## కేంద్ర మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలి...

శ్రీరంగాపురం మండలం డిసెంబర్/ 23 (సి కే న్యూస్)కేంద్ర మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలి అని శ్రీరంగాపురం మండలం అధ్యక్షులు రాములు యాదవ్ మాట్లాడుతు, మొన్న జరిగిన పార్లమెంట్ సమావేశాలలో కేంద్రం హోమ్ మంత్రి అమిత్ షా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అవహేళనతో అవమాన పరచడం జరిగింది . బీజేపీ ప్రభుత్వంలో కేంద్ర మంత్రి అమిత్ షా చేసినవంటి వాక్యాలను కండిస్తూ రాజీనామా చేయాలని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కోరడమైనది టౌన్ అధ్యక్షులు గోవిందు ఎక్స్ ఎంపీటీసీ ఎల్లస్వామి, మండలం ఉపాధ్యక్షులు అశోక్ రెడ్డి పి రాములు, సోషల్ మీడియా రమేష్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి.

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),డిసెంబర్ 23,** జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధికి అధికారులు పూర్తిస్థాయిలో సహకరించి టీఎస– ఐపాస్, టీప్రైడ్ కింద అర్హమైన పరిశ్రమలకు ఏ మాత్రం ఆలస్యం చేయకుండా అనుమతులు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. సోమవారం క్యాంపు కార్యాలయం లో కలెక్టర్ అధ్యక్షతన టీఎస్ –ఐపాస్, జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ సమావేశాన్ని అధికారులతో కలిసి నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. పరిశ్రమల స్థాపనకు జిల్లా ఎంతో అనుకూలంగా ఉందని, దీంతో పెట్టుబడులు పెట్టి పరిశ్రమలను స్థాపించేందుకు పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తున్నారన్నారు. వారికి అన్ని రకాల అర్హతలుంటే త్వరితగతిన అనుమతులివ్వాలని సూచించారు. ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా టీఎస్ – ఐపాస్, టీప్రైడ్ కింద పీఎం ఈజిపి, పీఎం ఎఫ్ఎంఈ, ముద్ర రుణాలు వంటి పథకాలు మరియు డీఆర్డీఏ ద్వారా మహిళలను పారిశ్రామికవేత్తలుగా ఎదిగేలా పరిశ్రమలు స్థాపించాలన్నారు. టీ ప్రైడ్ పథకం ద్వారా 35% మరియు 45% సబ్సిడీ పొందవచ్చు అన్నారు.అలాగే టీఎస్ ఐ–పాస్ కింద పరిశ్రమలకు కావాల్సిన వివిధ అనుమతులు మంజూరు, పురోగతిని కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లాలో మినీ రైస్ మిల్ లు, చేపల పెంపక యూనిట్లు, ఆయిల్ ఫార్మ్, మేజ్ పరిశ్రమలు, కులవృత్తుల కు చేయూత, రవాణా వాహనాలు తదితర పరిశ్రమం లో జిల్లా లో ఏర్పాటు చెయ్యాలని తద్వారా గిరిజనులు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలన్నారు. అదేవిధంగా అశ్వాపురం భారజాల కర్మాగారం అణు జల ఉత్పత్తి అనంతరం మిగిలిన నీటిని వృధాగా వదిలేస్తున్నారని, ఆ నీటిలో ఎంతో పోషక విలువలతో కూడుకుని ఉంటాయి కాబట్టి ఆ నీటి ఉపయోగం తో మినరల్ వాటర్ ప్లాంటును స్థాపించడం ద్వారా స్థానిక గిరిజనులు అభివృద్ధి చెందవచ్చు అన్నారు. అదేవిధంగా కర్మాగారంలో ఫ్లై యాష్ ను ఉపయోగం తో ఇటుకల తయారీ పరిశ్రమలను నెలకొల్పటానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం గిరిజనులకు అందించే రుణాల పైన అవగాహన కల్పించాలని అన్నారు.

ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల అధికారి తిరుపతయ్య, ఐపిఓ పృథ్వి, జిల్లా ఫైర్ అధికారి క్రాంతి కుమార్, జిల్లా మైనింగ్ అధికారి దినేష్, ఎల్ డి ఎం రామ్ రెడ్డి, గ్రౌండ్ వాటర్ డిపార్ట్మెంట్ అధికారి రమేష్ మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయం.

**రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల.**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),డిసెంబర్ 23,**
రైతు సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వ పాలన సాగిస్తున్నదని లిరాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్, డి సి ఎం ఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. సోమవారం జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా పాల్వంచ మండల పరిధిలోని సంగెం గ్రామంలోని రైతులను కొత్వాల సన్మానించారు.

ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ అన్నదాతలు ఆనందంగా ఉండాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం అన్నారు. ఒకే దఫా రెండు లక్షల రుణ మాఫీతో రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 21 వేల కోట్ల రుణమాఫీ చేసిందన్నారు. సన్న ధాన్యం పై క్వింటాలు కు 500 రూపాయల బోనస్, రైతు భీమా వంటి పథకాలతో రైతు ప్రభుత్వంగా నిలిచిందాన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే రైతులకు అన్నీ విధాలా లబ్ది చేకూరుతుందని కొత్వాల అన్నారు.

ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ చౌగాని పాపారావు, రైతులు గంగుల వెంకటేశ్వరరెడ్డి, అప్పోజు సత్యనారాయణ, నస్కూరి రమేష్, గంగుల సత్యనారాయణ రెడ్డి, దనుగూరి వెంకన్న, దనుగూరి సురేష్, బాలరాజు, మస్తాన్, భగవాన్ కాంగ్రెస్ నాయకులు పైడిపల్లి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరూరు పల్లె దవఖానాలో డాక్టర్ లేక రోగులు విలవిల.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు డిసెంబర్ 24 :** ఆరూరు గ్రామం వలిగొండ మండల్ యాదాద్రి భువనగిరి జిల్లా గ్రీన్ వెల్స్ డే సందర్భంగా కలెక్టర్ గారికి వినతి పత్రం అందజేయడం జరిగింది విషయం ఏమనగా అరూరు గ్రామంలో గత 20 రోజుల నుండి పల్లె దావకాన లో డాక్టరు లేక రోగులు చాలాఇబ్బంది పడుతున్నారు ఇట్టి విషయం జిల్లా కలెక్టర్ దృష్టికి మరియు డిఎంహెచ్వో దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది వారు సానుకూలంగా స్పందించి వెంటనే డాక్టర్ను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చినారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు బండారు నరసింహారెడ్డి వలిగొండ మండల కాంగ్రెస్ పార్టీ ఓబిసి సెల్ అధ్యక్షులు చిలకమర్రి కనకాచారి పాల్గొని వినతి పత్రం అందజేశారు



**సి కె న్యూస్ ప్రతినిధి పటాన్చెరు నియోజకవర్గ**/సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం పటాన్చెరులోని ఈ రోజు లయన్స్ క్లబ్ ఆఫ్ పటానుచెరువు వారి ఆధ్వర్యాన జాతీయ రైతు దినోత్సవాన్ని పటానుచెర్వులోని లయన్స్ భవన్ యందు ఘనంగా నిర్వహించినారు. ఈ సందర్భముగా మాజి జడ్.పి.టి.సి యం జైపాల్ మరియు పి. మనోహర్ రెడ్డిలను ఉత్తమ రైతులుగా గుర్తించిన లయన్స క్లబ్ సభ్యులూ,లయన్స్ క్లబ్ డిస్టిక్ ఛైర్మేన్ బుక్కినేని వెంకటేశ్వర్లు,స్థానిక క్లబ్ అధ్యక్షులు వి.ప్రకాశ్ రావు,ప్రధాన కార్యదర్శి సోమ సీనయ్య ,మరియు స్థానిక క్లబ్ మాజి అధ్యక్షులు బి.జనార్ధన్ రెడ్డి,మతీన్ ల,క్లబ్ సభ్యుల సమక్షములో ఘనంగా సన్మానించారు.

# ఇందిరమ్మ ఇళ్ళ లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా జరుగుతుంది





**ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య**

**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి,డిసెంబర్ 23,** ఇందిరమ్మ ఇళ్ళ లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా జరుగుతుందని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. టేకులపల్లి తహసీల్దార్ ఆవరణ లో ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణానికి వారు భూమి పూజ చేశారు. గత ప్రభుత్వం పేదలకు ఇల్లు మంజూరుచేస్తామని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిందని ఎమ్మెల్యే కోరం కనకయ్య విమర్శించారు. ఇందిరమ్మ రాజ్యం లో అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు, సంక్షేమ పథకాలు అందుతాయి అని ఆయన అన్నారు. పక్కా ప్రణాళిక తో ఇల్లు నిర్మించుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ కోరారు. ఈ కార్యక్రమం లో ఎంపిడిఓ రవీంద్రరావు, తహసీల్దార్ నాగ భవాని, హౌసింగ్ డి ఈ వెంకటేశ్వర్లు, ఏ ఈ డేవిడ్, సి .ఐ తా టిపాముల సురేష్ కాంగ్రెస్ జిల్లా నాయకులు కోరం సురేందర్ ,,మండల అధ్యక్షులు భూక్యా దేవనాయక్,యూత్ కాంగ్రెస్ స్టేట్ జనరల్ సెక్రెటరీ భూక్యా వెంకటేష్,మండల నాయకులు ఈది గణేష్, పొశాలు,రెడ్యా నాయక్,బండ్ల రజినీ,ఇస్లావత్ గణేష్,సంజయ్,బండ్ల శ్రీను,శంకర్,రవి,సర్దార్, సుదీప్ తదితరులు పాల్గొన్నారు

# మహిళా సంఘాలపై జోక్యం చేసుకుంటున్న కౌన్సిలర్

**మహిళా సంఘం నాయకురాలు అక్కల జ్యోతి**




**పెబ్బేరు డిసెంబర్23 (సి కే న్యూస్)** పెబ్బేరు పట్టణంలో రెండో వార్డు కౌన్సిలర్ అక్కమ్మ మహిళా సంఘాలపై మితిమీరిన ఆగడాలు చేస్తూ మహిళలను గందరగోళానికి గురిచేస్తుందని మహిళా సంఘం నాయకురాలు అక్కల జ్యోతి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మహిళా సంఘం నాయకులతో కలిసి ప్రెస్ క్లబ్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...పెబ్బేరు పట్టణంలో 10 ఏళ్ల క్రితం నిర్మించిన భవనాన్ని వెంచర్ కు బాటలేదని వారితో కుమ్మక్కై మహిళా సంఘాన్ని మున్సిపాలిటీ అనుమతి లేకుండా కౌన్సిలర్ అక్కమ్మ కూల కొట్టిందని ఆమెపై పోలీసులకు ఫిర్యాదు చేస్తే ఇంతవరకు పట్టించుకోలేదన్నారు.ఇటీవల పెబ్బేరు పట్టణంలో రోడ్డులో వెడల్పులో ఇండ్లు కోల్పోయిన బాధితులకు స్థల సేకరణలో భాగంగా మున్సిపల్ కి సంబంధించిన కొంత పార్కును తొలగించారని ఆ విషయంలో మున్సిపల్ చైర్మన్ పై కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని అక్కమ్మ డిమాండ్ చేసిందని,మరి ఆమె మహిళా సంఘాన్ని పడగొడితే కేసు చేయరా అని డిమాండ్ చేశారు.మహిళా సంఘం సంఘం భవనం కూలగొట్టిన కౌన్సిలర్ అక్కమ్మ పై కేసు నమోదు చేసి అరెస్టు చేయకపోతే మున్సిపాలిటీ పరిధిలోని మహిళల ధర్నాలు చేస్తామని అదేవిధంగా రానున్న కౌన్సిల్ ఎన్నికల్లో ఆమె పోటీ చేసిన వార్డులో మహిళలందరూ కలిసి ఆమెకు వ్యతిరేకంగా ఆమె చేసిన అవినీతి అక్రమాలు మోసాలు అన్ని ప్రజలకు వివరించి ఆమెను ఓడిస్తామన్నారు.పెబ్బేరు అంబేద్కర్ మహిళా సంఘం నాలుగు నెలల కింద ఎన్నికలు జరిగితే అక్కమ్మ పోయి ఆ సంఘాన్ని తొలగించారని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు.పద్ధతి ప్రకారం రెండేళ్లకోసారి ఎన్నికలు జరగాల్సి ఉండగా కౌన్సిలర్ అక్కమ్మ ఆమె రాజకీయ లబ్ధి కొరకు ఆమె వెంట ఉండే కార్యకర్తలను సంఘాలు నియమిస్తుందని అన్నారు. దీంతోపాటు మహిళా సంఘాలలో కొంతమంది రాజకీయ నాయకులు జోక్యం చేసుకుంటున్నారని మా మహిళా సంఘాల పై జోక్యం చేసుకుంటే రానున్న ఎన్నికల్లో వారికి మహిళలు తగిన బుద్ధి చెబుతారని అన్నారు.కార్యక్రమంలో మహిళా సంఘం ప్రదాన కార్యదర్శి బొజ్జమ్మ,కవిత,కథలమ్మ,పత్తిరెడ్డి పార్వతి,మహేశ్వరమ్మ,నస్రిన్ బేగం తదితరులు పాల్గొన్నారు

# 26 న కొత్తగూడెంలో సిపిఐ వసంతోత్సవ ర్యాలీ.

**సిపిఐ జిల్లా నాయకులు జమలయ్య.**




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 23,**
భారత కమ్యూనిస్టు పార్టీ వందో ఏట అడుగుపెడుతున్న సందర్భంగా ఈ నెల 26న సిపిఐ ఆధ్వర్యం లో జిల్లా కేంద్రంలో వసంతోత్సవ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా సమితి సభ్యులు, కొత్తగూడెం పట్టణ సహాయ కార్యదర్శి కంచర్ల జమలయ్య తెలిపారు. స్థానిక సిపిఐ కార్యాలయం 'శేషగిరి భవన్'లో సోమవారం జరిగిన కొత్తగూడెం పట్టణ కార్యవర్గ సభ్యులు, ముఖ్య నాయకుల సమావేశంలో జమలయ్య మాట్లాడుతూ భారత దేశంలో వందేళ్ల చరిత్రగల ఏకైక పార్టీ సిపిఐ అని, స్వతంత్ర పోరాటంలో సిపిఐ కీలక పాత్ర పోషించిందని, స్వతంత్ర అనంతర దేశ నిర్మాణంలోనూ కీలక భూమిక పోషించిందని తెలిపారు. వసంతోత్సవాల సందర్భంగా అన్నివార్డుల్లో జెండావిష్కరణలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ర్యాలీకి పార్టీ శ్రేణులు అధికసంఖ్యలో తరలి రావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో భూక్యా శ్రీనివాస్, నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, ధర్మరాజు, బోయిన విజయ్ కుమార్, జహీర్, ప్రభాకర్, ఎర్రబెల్లి శంకర్, నేరెళ్ల శ్రీనివాస్, దాట్ల శ్రవణ్, ఇర్ఫాన్, నేరెళ్ల రమేష్, అజయ్, విజయలక్ష్మి, భాగ్యలక్ష్మి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# బూర్గంపాడు మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం ముందు అమిత్ షా దిష్టిబొమ్మ దగ్ధం




**సీ కే న్యూస్ :** సిపిఎం పార్టీ బూర్గంపాడు మండల కమిటీ ఆధ్వర్యంలో
ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్ర హోంశాఖ మంత్రి అమీత్ షా అంబేద్కర్ పై పార్లమెంట్లో చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ బూర్గంపాడు మండల కేంద్రంలో దిష్టిబొమ్మని దాహనం చేయటం జరిగిందని అంబేద్కర్ రాజ్యాంగంలో అన్ని జాతులకు సమానత్వం ఉండాలని ప్రతి పౌరులకి హక్కు కల్పిస్తూ రాసిన రాజ్యాంగం అంబేద్కర్ ని అవమానించడం చాలా దారుణమని అన్నారు
ఇవాళ రిజర్వేషన్లు ఉండటంలో కేంద్రంలో ఉన్న బిజెపి మంత్రులు గాని ఎంపీలు గాని అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలో పొందుపరిచిన రిజర్వేషన్లు ద్వారా పార్లమెంట్ సభకు ప్రతి ఒక్కరూ ఎంపిక అయితున్నారని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు ఒక రిజర్వేషన్ ఉండటం వల్ల అలాంటి రిజర్వేషన్ లేకుండా చేయాలని చూస్తున్నా
బిజెపి ఎన్డీఏ ప్రభుత్వం అనేక కొత్రలతో రాజ్యాంగాన్ని లేకుండా చేయాలనే మన ధర్మ శాస్త్రాన్ని ముందుకు తీసుకురావాలని చూస్తున్నా బిజెపి అనేక కుట్రలు చేస్తున్నారని ఆర్ఎస్ఎస్ బజరంగ్దళ్ ఇతర బిజెపికి సంబంధించిన సంస్థలు రాజ్యాంగాన్నికి తోట్లు పోడుతున్న పరిస్థితి
ఈ దేశంలో ఉన్న ప్రతి పౌరుడు తీవ్రంగా అమిషా వైఖరిని ఖండించాలని పార్లమెంటు నుండి బర్తరఫ్ చేయాలని అన్నారు
ఈ దేశం కోసం
ఈ సమాజం కోసం విద్య వైద్యం ప్రజల హక్కుల కోసం అంబేద్కర్ గారు అనేక విషయాలను సంవత్సరాలు కష్టపడి అనేక ఇబ్బందులు పెట్టిన గాని ఈ దేశాన్ని రక్షించే విధంగా సామాన్యుడికి అందుబాటులో ఉండే విధంగా రిజర్వేషన్ రాజ్యాంగాన్ని రాసిన అంబేద్కర్
బిజెపి రాజ్యాంగాన్ని లేకుండా చెయ్యాలనే ప్రయత్నం చేస్తుందని బిజెపి ఇలాంటి మత ఘర్షణలు పెట్టే మత పార్టీలని ప్రజల నుంచి దూరంగా ఉంచాలని రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని సిపిఎం పార్టీ బూర్గంపాడు మండల కమిటీ కోరింది
ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు పాపినేని సరోజన, పాండవుల రామనాథం, ఎస్ కె అబిదా, భయ్యా రాము, మాజీ జడ్పిటిసి భూపాల్ నరసింహారావు, పాపారావు, శ్రీను, వెంకయ్య, తదితరులు పాల్గొన్నారు

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలి...



**ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ బి. బాలమాయా దేవి**

**ఓటర్ జాబితా సవరణ పారదర్శకంగా చేపట్టాలి**

**ఓటర్ సవరణ జాబితా 2025 పై సంబంధిత అధికారులతో సమీక్షించిన ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్**

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, డిసెంబర్–23:**

జిల్లాలో 18 సంవత్సరాలు నిండిన అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలని ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ బి. బాలమాయా దేవి అన్నారు.

సోమవారం కలెక్టరేట్ లో ఓటర్ సవరణ జాబితా 2025 పై ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ బి. బాలమాయాదేవి, అదనపు కలెక్టర్ లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు.

ఈ సందర్భంగా ఓటర్ సవరణ జాబితా 2025 పై జిల్లాలో చేపడుతున్న చర్యలను అదనపు కలెక్టర్లు, అధికారులు వివరించారు.

ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ బి. బాలమాయా దేవి మాట్లాడుతూ, ఓటర్ జాబితాలో నూతనంగా నమోదవుతున్న వారి వివరాలను ర్యాండంగా చెక్ చేయాలని సూచించారు. ఓటర్ జాబితాకు సంబంధించి వచ్చిన ప్రతి అభ్యంతరం, క్లెయిమ్ ను పూర్తి స్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని అధికారులకు సూచించారు.

ఓటర్ జాబితా నుంచి ఓటు తీసే సమయంలో స్పష్టమైన సమాచారం, కారణాలు ఉండాలని, ఓటర్ జాబితా సవరణ 2025 పూర్తి పారదర్శకంగా జరగాలని, ప్రతి కార్యక్రమంలో రాజకీయ పార్టీల ప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని అన్నారు. అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ, జిల్లాలో డ్రాఫ్ట్ ఓటర్ జాబితా సందర్భంగా ఫారం 6, 6ఏ, 7, 8 దరఖాస్తులు 21 వేల 274 రాగా, ఇప్పటివరకు 18 వేల 192 దరఖాస్తులు పరిష్కరించామని, 2 వేల 977దరఖాస్తులు తిరస్కరించగా, 105 పెండింగ్ లో ఉన్నాయని, నవంబర్ నెలలో నిర్వహించిన స్పెషల్ క్యాంపెయిన్ రోజులలో జిల్లాలో మొత్తం 1181 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.

ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, ఆర్డీవోలు నర్సింహారావు, రాజేందర్, తహసీల్దార్లు, కలెక్టరేట్ ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ స్వామి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అమిత్ షా అంబేద్కర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి

- దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలి.
- సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు.



సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం:కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా అంబేద్కర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి ఈ దేశ ప్రజలకి క్షమాపణ చెప్పాలి అని సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. ఈరోజు సిపిఎం ఖమ్మం త్రీ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక వర్గ సంఘం భవనంలో భారత రాజ్యాంగాన్ని కాపాడాలని ఈ దేశంలో లౌకికత్వాన్ని రక్షించాలని అనే అంశంపై సెమినార్ జరిగింది. ఈ సెమినార్కి సిపిఎం ఖమ్మం త్రీ టౌన్ కార్యదర్శి భూక్య శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈ దేశంలో బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చేముందు ఈసారి బిజెపి ప్రభుత్వానికి 400 పార్లమెంట్ సీట్లు వస్తాయని 400 సీట్లు రాగానే రాజ్యాంగాన్ని మారుస్తామని ఎన్నికల ప్రచారంలో మోడీ ప్రభుత్వం చెప్పుకుంది. అంతేకాకుండా ఈ దేశంలో ఉన్న ముస్లింలపై క్రిస్టియన్లపై అక్క సును వెళ్ళ కక్కింది. ముస్లింలు క్రిస్టియన్లు ఈ భారతదేశం లో వాళ్లు కాదు వలసవాదులు అని వాళ్లు ఈ దేశాన్ని విడిచిపెట్టి పోవాలని ముస్లింలను పాకిస్తాన్ వెళ్లాలని ఇలా మత విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా ఎన్నికల ప్రచారంలో చెప్పుకుంటూ వచ్చింది. అందుకే ఈ దేశ ప్రజలు బిజెపికి కేవలం 240 సీట్లు మాత్రమే ఇచ్చారు . ఆంధ్రప్రదేశ్లో చంద్రబాబు నాయుడు మద్దతు నితీష్ కుమార్ మద్దతు తోటి మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన తర్వాత మొన్న జరిగిన పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో ఒకే దేశం ఒకే ఎన్నికంటూ ఈ దేశంలో జెమినీ ఎన్నికలు రావాలని పార్లమెంట్లో బిల్లు తేవాలని చూసింది కానీ తగిన మెజార్టీ లభించనందున బిల్లును వాయిదా వేయడం జరిగింది. బిజెపి ప్రభుత్వం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని మార్చాలని ప్రజల హక్కులను కాలరాల్చాలని చూస్తా ఉంది. అందుకు ప్రజలందరూ కూడా చైతన్యవంతులై ముందుకు సాగాలని బిజెపి కుట్రలను సాధనీయకుండా చేయాలని ఆయన అన్నారు. భిన్న మతాలు కలిగిన ఈ దేశం అందరిదీ భారతదేశం ఇక్కడ అందరికీ జీవించే హక్కు ఉంది ఎవరు ఎక్కడికి వెళ్లాల్సిన పనిలేదు అందరం భారతీయులమే అని చెప్పి అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర నాయకులు యర్రా శ్రీకాంత్, సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి వరద సభ్యులు వై విక్రమ్, సిపిఎం ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు బండారు, రమేష్, ఎస్ నవీన్ రెడ్డి, సిపిఎం ఖమ్మం డివిజన్ నాయకులు వజేనేపల్లి శ్రీనివాసరావు, సిపిఎం సీనియర్ నాయకులు బండారు యాకయ్య, పత్తిపాక నాగ సులోచన, ఎల్లంపల్లి వెంకట్రావు, షేక్ హి మామ్, శీలం వీరబాబు, సోమ వరపు సుధీర్, నాయిని నరసింహారావు, రంగు హనుమంత చారి, షేక్ బాబు, మద్ది సత్యం, ఎర్ర మల్లికార్జున్, వేల్పుల నాగేశ్వరరావు, గబ్బేటి పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# దరిపల్లి(డేర్) కళాశాలలో ఘనంగా నిర్వహించిన నేషనల్ మ్యాథమెటిక్స్ డే



సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం రూరల్ పాలేరు నియోజకవర్గం : డిసెంబర్ 22 2024 శ్రీనివాస రామానుజన్ జన్మదినం మరియు నేషనల్ మ్యాథమెటిక్స్ డే సందర్భంగా ఈరోజు అనగా 23/12/2024 తారీఖున దరిపల్లి అనంత రాములు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ, డేర్ పాలిటెక్నిక్ కళాశాల నందు క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ క్విజ్ పోటీలో భాగంగా విద్యార్థిని విద్యార్థులు సైన్ తీటా, కాస్ తీటా, టాన్ తీటా, కాట్ తీటా, సెక్ తీటా మరియు కోసెక్ తీటా బృందాలుగా ఏర్పడి క్విజ్ లో పాల్గొన్నారు.దరిపల్లి విద్యాసంస్థల అధినేత మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ దరిపల్లి కిరణ్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు ప్రతి ఒక్కరూ కష్టపడి చదివి శ్రీనివాస రామానుజన్ అంతటి వారు కావాలని ఆకాంక్షించారు.ఈ క్విజ్ పోటీలో విన్నర్ గా ఎంపికైన కోసెక్ తీటా టీం జోష్ణ, ప్రదీప్, నవదీప్ సభ్యులను మరియు రన్నర్ గా ఎంపికైన కాస్ తీటా టీం సౌమ్య, కిషోర్, సుమంత్ సభ్యులను దరిపల్లి విద్యాసంస్థల అధినేత మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ దరిపల్లి కిరణ్ అభినందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అకాడమిక్ ఇంచార్జ్ డాక్టర్ శిరీష, కరస్పాండెంట్ దరిపల్లి స్వాతి, మ్యాథమెటిక్స్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ నవీన్, ఎన్సిసి కోఆర్డినేటర్ రవి, బీటెక్ అకడమిక్ ఇంచార్జ్ ప్రియాంక, ప్లేస్మెంట్ ఆఫీసర్ సతీష్, ఎంబీఏ విభాగాధిపతి డాక్టర్ ఎస్.కె హమీదుల్ల, ఎన్ఎస్ఎస్ మరియు యుబిఏ కోఆర్డినేటర్ ప్రవీణ్, వివిధ విభాగాల అధిపతులు రవికుమార్, రమేష్, పుల్లయ్య, కళ్యాణ్, కళాశాల టెక్నికల్ స్టాఫ్ విద్యాసాగర్, సోమశేఖర్, మౌనిష, లక్ష్మణ్, త్రివేణి, లక్ష్మీ ప్రసన్న మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# పట్టపగలే తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ

**18.5 తులాల బంగారం దోపిడీ**



సి కే న్యూస్ షాద్ నగర్ : రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని ఆశా కాలనీలో తాళం వేసి ఉన్న ఓ ఇంట్లో పట్టపగలే దొంగతనం జరిగింది యజమాని శ్రీనివాసరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... భవనం మొదటి అంతస్తులో ఉంటున్న వారి ఇంట్లోని కుటుంబ సభ్యులు ఊరికి వెళ్లగా, శ్రీనివాసరెడ్డి ఉదయం 8:30 కు ఇంటికి తాళం వేసి డ్యూటీ కి వెళ్ళాడు. రాత్రి 8 గంటలకు వచ్చి చూడగా ఒక రాడ్డు సహాయంతో తాళాన్ని బద్దలు కొట్టి బీరువాలో దాచి ఉంచిన 18.5 తులాల బంగారాన్ని చోరీ చేసినట్లు తెలిపారు. 100 కు డయల్ చేయగా పోలీసులు వచ్చి పరిసరాలను పరిశీలించి, క్లూస్ టీమ్ తో పరిశీలిస్తున్నారు...

# ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలి ....

**అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి**



ఖమ్మం, డిసెంబర్ 23:సికె న్యూస్ ప్రతినిధి
ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లు సంబంధిత అధికారులను ఆదేశించారు.

సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ లు ప్రజల దరఖాస్తులు స్వీకరించారు.

కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన బి. రవి గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 77 నందు ఎకరం 20 గుంటల వ్యవసాయ భూమి తన తల్లి పేరు మీద ఉందని, ఆ భూమిపై తాను ఆధారపడి జీవిస్తున్నామని, 10 సంవత్సరాల క్రితం ఎన్టీపీసీ స్వాధీనం చేసుకుని జీవనోపాధి కల్పిస్తామని హామీ ఇచ్చారని, ఇప్పటివరకు ఎటువంటి ఉద్యోగం ఇప్పించలేదని, దరఖాస్తు పరిశీలించి నాకు ఏదైనా ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం ఆర్డీఓకు రాస్తూ పరిశీలించి నిబంధనలు ప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు.

రఘునాథ పాలెం మండలం భూడిదంపాడు గ్రామానికి చెందిన కే. శిల్ప ప్రజా పాలన కార్యక్రమం నందు దరఖాస్తు నెంబర్ 202438/499 ద్వారా ఇందిరమ్మ ఇంటి కోసం దరఖాస్తు చేశానని, గ్రామంలో జరిగే సర్వేలో తన పేరు రాలేదని, ఆన్లైన్లో పేరు వచ్చే విధంగా చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఈఈ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.

సింగరేణి మండలం గంగారాం తండ గ్రామానికి చెందిన భూక్యా ఉషారాణి తాను బిఎడ్ చదివానని, సదరం సర్టిఫికెట్ లో వివరాలు తప్పుగా నమోదు అయ్యాయని, వాటిని సరి చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, డిపిఎం చేయూతకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.

కల్లూరు మండలం చెన్నూరు గ్రామానికి చెందిన తుడుం బేబి తాము ఎస్సి కులానికి చెందిన వారమని, కూలి పని చేస్తూ జీవిస్తున్నామని, వ్యవసాయం నిమిత్తం సెంటు భూమి లేదని మా యందు దయతలిచి వ్యవసాయం చేసుకునేందుకు ప్రభుత్వం తరపున భూమి సహాయం చేయగలరని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కల్లూరు తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.

ప్రజావాణి అనంతరం తెలంగాణ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ సందర్భంగా అదనపు కలెక్టర్ లు ఉద్యోగులతో కలిసి కేక్ కట్ చేశారు.

ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, డిఆర్వో ఎం. రాజేశ్వరి, కలెక్టరేట్ పరిపాలన అధికారి అరుణ, తదితరులు తెలిపారు.

# దుర్గ గుడి అధ్యక్షురాలు ను సన్మానించిన లయన్ డాక్టరు గోళ్ళ భూపతి రావు..



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 23,పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఇన్ గెట్ వద్ద ఉన్నటువంటి శ్రీ శ్రీ శ్రీ కనకదుర్గ అమ్మవారి టెంపుల్ గ్రీన్ భద్రాద్రి సభ్యురాలు పర్యవరణ ప్రేమికురాలు అయన గంగభారతిని బస్టాండ్ దగ్గర ఉన్న దుర్గగుడి కి అధ్యక్షు రాలుగా నియమించబడిన సందర్భంగా డా. గోళ్ళ భూపతి రావు, ఎల్ వెంకటేశ్వర్లు,మరియు కదాలి నాగరాజు లు దుస్సాలువాతో సన్మానించడం జరిగినది. ప్రముఖ పర్యప్రేమికులు లయన్ డాక్టర్ గోళ్ళ భూపతి రావు మాట్లాడుతూ గ్రీన్ భద్రాద్రి లో వీరు చేసిన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా విజిలెన్స్ కమిటీ మెంబర్ లకావతు వేంకటేశ్వర్లు మరియు సంఘ సేవకుడు కదాలి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# నూతన సబ్ స్టేషన్ ఏర్పాటు కొరకు స్థలాన్ని పరిశీలించిన ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య.



సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి,డిసెంబర్ 23: సోమవారం ముత్యాలంపాడు ఎక్స్ రోడ్ నందు నూతన సబ్ స్టేషన్ ఏర్పాటు కొరకు స్థలాన్ని పరిశీలించిన ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య .ఈ కార్యక్రమంలో టేకులపల్లి తాసిల్దార్ నాగ భవాని , జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్ , మండల అధ్యక్షులు దేవానాయక్, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఈది గణేష్, రెడ్యానాయక్, పోషాలు, బానోత్ రవి, సర్దార్, కాలే ప్రసాద్,రాందాస్, నాగేశ్వరరావు, శివ లాల్,సుదీప్,హనుమంతు, మూడు గణేష్,శివాజీ,కోటి,వెంకట్,రమేష్ ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య టెక్నో స్కూల్ లో ఘనంగా గణిత దినోత్సవ, రైతు దినోత్సవ మరియు సెమీ క్రిస్టమస్ వేడుకలు





సి కె న్యూస్ ప్రతినిధి:స్థానిక ఎన్టీఆర్ విగ్రహం వద్ద గల శ్రీ చైతన్య టెక్నో స్కూల్ లో గణిత దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్థులు గణిత శాస్త్రానికి సంబంధించిన అనేక ఎగ్జిబిట్లు, గణిత నమూనాలను తయారుచేసి, పాఠశాల ఆడిటోరియంలో ప్రదర్శించడం జరిగింది .

మధ్యాహ్నం జరిగిన రైతు దినోత్సవ వేడుకలలో మాన్సింగ్ అనే ప్రముఖ రైతును ఆహ్వానించి వారిని ఘనంగా సన్మానించడం జరిగింది. మాన్ సింగ్ మాట్లాడుతూ రైతు దేశానికి వెన్నెముక అని అతడు అలిగితే అన్నము దొరకదని విద్యార్థులకు తెలియజేశారు.

అలాగే సెమీ క్రిస్టమస్ వేడుకలు అద్భుతంగా జరిగాయి. శాంతా క్లాస్ వేషధారణలో విద్యార్థులు అలరించారు. విద్యార్థులందరూ క్రిస్టమస్ గీతాలను ఆలపించారు. విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. గెలిచిన విజేతలకు బహుమతులు అందించారు.

ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య , పాఠశాల ప్రిన్సిపాల్ పివిఆర్ మురళీమోహన్ , వైస్ ప్రిన్సిపాల్ శ్ నివేదిత , డీన్, ప్రైమరీ, ప్రీ ప్రైమరీ ఇన్చార్జులు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.






# అమిత్ షా చేసిన వివాదాస్పద వ్యాఖ్యలకు నిరసనగా భారీ ర్యాలీ

**ముఖ్య అతిథిగా పాల్గొననున్న ఎంపీ రఘురాం రెడ్డి**



సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం డిసెంబర్ 23:-నేడు.. ఖమ్మంలో నిర్వహించే కాంగ్రెస్ ర్యాలీకి పార్టీ నాయకులకు, శ్రేణులకు ఆహ్వానం

ఖమ్మం: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ పై ఇటీవల పార్లమెంట్ లో కేంద్ర హెూం మంత్రి అమిత్ షా చేసిన వివాదాస్పద వ్యాఖ్యలకు నిరసనగా.. కాంగ్రెస్ ఖమ్మం జిల్లా కమిటీ పిలుపునిచ్చిన నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాల్సిందిగా ఆ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, శ్రేణులకు ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం ఉదయం 10 గంటలకు కాంగ్రెస్ జిల్లా కార్యాలయం ( సంజీవరెడ్డి భవన్) నుంచి జెడ్పీ సెంటర్ వరకు జరిగే నిరసన ర్యాలీకి కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, శ్రేణులు అధిక సంఖ్యలో హాజరు కావాల్సి%శీ%దిగా కోరారు. అనంతరం నూతన కలెక్టరేట్ లో వినతిపత్రం సమర్పించే.. కార్యక్రమాన్ని జయప్రదం చేయాల్సిదిగా కోరారు. ఈ మేరకు ఎంపీ రఘురాం రెడ్డి క్యాంపు కార్యాలయం నుంచి సోమవారం ఓ ప్రకటన వెలువడింది.

# శ్రీ చైతన్య సేవా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పేద ప్రజలకు కి క్రిస్టమస్ బట్టల పంపిణీ



సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం డిసెంబర్ 23:- క్రిస్టమస్ సందర్భంగా శ్రీ చైతన్య సేవా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిరే పేదలకు చీరలు, పండ్లు పంపీణీ కార్యక్రమం చేపట్టారు. గత 20 ఏళ్లకు పైగా ఇటువంటి సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని నిరు పేదలు కూడా క్రిస్టమస్ను సెలబ్రేట్ చేసుకోవాలనే ఉద్దేశంతో ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని శ్రీ చైతన్య సేవా సంక్షేమ సంఘం అధ్యక్షురాలు పద్మా అన్నారు. ఈ కార్యక్రమంలో 19 డివిజన్ కార్పొరేటర్ శామకూరి వెంకటనారాయణ, రవి, వెంకట నారాయణ, రమ, దుర్గారావు పాల్గొన్నారు

# ఇచ్చోడలో ఘనంగా క్రిస్టమస్ వేడుకలు.





**సి కె న్యూస్ ప్రతినిధి:** అదిలాబాద్ జిల్లా బోథ్ నియోజక వర్గం ఇచ్చోడ మండల కేంద్రంలోని గంగా రెడ్డి గార్డెన్లో క్రిస్టమస్ వేడుకలకు ముఖ్య ప్రసంగికులుగా హాజరైన బిషప్ డాక్టర్ పీటర్ నాయక్ లకావత్ "క్రిస్మస్ సందేశాన్ని అందించారు."

ఈ నేపథ్యంలో స్థానిక ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని బోథ్ నియోజకవర్గంలోని తొమ్మిది మండలాలకు చెందిన క్రైస్తవ సహోదరులు సంతోషంగా ఈ క్రిస్మస్ పండుగను జరుపుకోవాలని మరియు కేక్ కట్ చేసి వారు అందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. పాస్టర్స్ మరియు వారి సంఘాలు ఎప్పుడు ఏ కష్టం వచ్చిన వెంటనే నా దృష్టికి తీసుకొస్తే నేను దగ్గరుండి మిమ్ములను ఆదుకోవలసిన బాధ్యత నాపై ఉందని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ భరోసా ఇచ్చారు.



ఈ కార్యక్రమంలో స్థానిక టి.ఆర్. ఎస్. పార్టీ నాయకులు కార్యకర్తలు, ఎంపీడీఓ, పాస్టర్ క్రాంతి కుమార్, పాస్టర్. నెహెమ్యా, పాస్టర్. సునిల్, పాస్టర్. మాణిక్యం, మరియు తొమ్మిది మండలలకు చెందిన క్రైస్తవులు 1000 మంది భక్తులు మరియు 65మంది పాస్టర్స్ తదితరులు పాల్గొన్నారు.

## బాబా స్ఫూర్తిగా పేదలను ఆదరించాలి: ప్రత్తిపాటి పిలుపు

**బాపట్ల సి కె న్యూస్ ప్రతినిధి:**

– సహ చట్టం, హక్కులు, ప్రభుత్వ పథకాలు అందించాలి అమరావతి పేదలకు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తిగా సమాచార హక్కు చట్టం,హక్కులు,ప్రభుత్వ పథకాలు అందించేలా ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఫోరమ్ ఫర్ ఆర్టీఐ జాతీయ అధ్యక్షులు ప్రత్తిపాటి చంద్రమోహన్ పిలుపు నిచ్చారు. రాజధాని అమరావతి లోని ఎఫ్ ఆర్టీఐ కేంద్ర కార్యాలయంలో ప్రత్తిపాటి నీ ఏపీ రాష్ట్ర వర్కింగ్ కమిటీ అద్యక్షులు రేవతి, తిరుపతి సిటీ లీగల్ అధ్యక్షులు మహాలక్ష్మి సోమవారం పరామర్శించారు. అనంతరం ప్రత్తిపాటి మాట్లాడుతూ సేవా సంస్థలు తమ లక్ష్యాలను సాధించేందుకు కృషి చేస్తూ , అంగారిన వర్గాల ప్రజల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లి పరిష్కారం అయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. ఆర్టీఐ, హ్యూమన్ రైట్స్ కార్యకర్తలు అవినీతిని అరికట్టేందుకు నీతి నిజాయితీ గా న్యాయ బద్దంగా వ్యవహరించాలని కోరారు. వచ్చే ఏడాది నుండి ఎఫ్ ఆర్టీఐ ఆద్వర్యంలో వినూత్న కార్యక్రమాలు నిర్వహించ నున్నట్లు ప్రత్తిపాటి ప్రకటించారు.

# వెలగని అర్ధరాత్రి దీపాలు...



కౌన్సిలర్ కు దేవస్థానం హెచ్చరిక.. వ్యాపారులపై కఠిన చర్యలు...

**శ్రీకాళహస్తి,సి కె న్యూస్ ప్రతినిధి:** శ్రీకాళహస్తి ఆలయం సమీపంలో అర్ధరాత్రి తర్వాత వెలుగుతున్న రాహుకేతు దీపాలకు దేవస్థానం అధికారులు చెక్ పెట్టారు. గోదావరి పత్రికలో ఆదివారం ప్రత్యేక కథనం రావడంతో ఈవో బాపిరెడ్డి వెంటనే స్పందించారు. ఆరు బయట నిద్రపోయే భక్తులను లేపి రాహు కేతు పేరుతో దీపాలు పెట్టించే



వ్యాపారులపై నిఘా పెట్టారు. హెూంగార్డులు, సెక్యూరిటీ సిబ్బందిని బందోబస్తు ఏర్పాటు చేయించారు. వ్యాపారులు కల్తీ నెయ్యి దీపాలు, పసుపు దారాలు అమ్మకుండా కట్టడి చేశారు. వీరిని వెనక నుంచి నడిపిస్తున్న ఒక మాజీ కౌన్సిలర్ రంగంలోకి వచ్చారు. దీంతో దేవస్థానం అధికారులు ఆయనను హెచ్చరించారు. అర్ధరాత్రి తర్వాత భక్తుల చేత దీపాలు వెలిగించడానికి తనకు కొంతమంది మద్దతు ఇస్తున్నారని ఆయన ఈ సందర్భంగా పేర్లు చెప్పగా దేవస్థానం అధికారులు ఖండించారు. మరోసారి దీపాలు పెట్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దేవస్థానం సిబ్బంది వ్యాపారులను కూడా హెచ్చరించారు. ఆలయం తెరిచిన తర్వాత మాత్రమే పూజా సామగ్రి విక్రయించాలని లేకుంటే దుకాణాలు మూసివేస్తామని స్పష్టం చేశారు...

# యేసుక్రీస్తు చూపిన బాటలో నడవాలి



**జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి**

**బాపట్ల సి కె న్యూస్ ప్రతినిధి:** :లోక రక్షకుడైన యేసు క్రీస్తు జన్మించిన రోజును క్రిస్మస్ పర్వదినంగా ప్రపంచవ్యాప్తంగా ప్రేమ,అభిమానాలతో జరుపుకుంటారని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అన్నారు.క్రిస్మస్ పండగను పురస్కరించుకొని సోమవారం,సాయంత్రం కలెక్టరేట్లోని పి.జి.ఆర్.ఎస్ హాల్ లో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ, క్రైస్తవ మైనారిటీ ఆర్థిక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకల" హై టీ " కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రైస్తవులకు క్రిస్మస్ పండగ గొప్పదని, ఈ పండుగను అందరూ కుటుంబ సభ్యులందరితో కలిసి ఆనందోత్సవాలతో జరుపుకోవాలన్నారు. ప్రపంచ మానవాళికి ప్రేమ, దయ, అహింసా మార్గాన్ని యేసుక్రీస్తు చూపారని ఆయన అన్నారు.మనకు చాలా మతాలు ఉన్నాయని, అన్ని మతాలు కూడా ఒకే పోలికను కలిగి ఉన్నదని, మనుషులందరూ మానవత్వాన్ని కోరుకుంటారని అన్నారు. ఇతర వ్యక్తుల పట్ల ప్రేమ దయ కలిగి ఉండాలని అన్నారు.అహింస మార్గాన్ని ఆచరించటం, ఇతరుల పట్ల హాని తలపెట్టకుండా ఉండటం, ధర్మాన్ని నువ్వు కాపాడితే అది నిన్ను కాపాడుతుంది అని ఆయన అన్నారు. మనుషులు అని పిలవడానికి కారణం మానవత్వం కలిగి ఉండటం అని అన్నారు. శాంతి, పరోపకారం వంటి గుణాలతో మెలగాలని యేసు చూపిన మార్గం నేటి సమాజానికి దిక్సూచిలా మారిందని కలెక్టర్ చెప్పారు. యేసు క్రీస్తు ఒక



ప్రశాంతమైన సమాజాన్ని ఆకాంక్షిస్తూ ఒక ధార్మిక మార్గాన్ని ప్రజలకు సూచించారన్నారు. వారికి హాని కలిగించిన వ్యక్తిని క్షమించాలని దైవాన్ని కోరిన గొప్ప మహనీయులని ఆయన అన్నారు. మనుషులందరూ ఒక సహోదర భావంతో కలిసి మెలిసి ఉండాలన్నారు. మనదేశంలో విభిన్న మతాలు, కులాలు ఉన్నప్పటికి మనందరం ఒక్కటిగా ఉన్నామన్నారు. యేసు క్రీస్తు చూపిన మార్గంలో నడుస్తూ సత్ప్రవర్తన కలిగి ఉండాలన్నారు. ఆర్థికంగా సామాజికంగా వెనుకబడిన కులాలు ఈ క్రైస్తవ మతాన్ని ఆచరిస్తూ, ఆదరిస్తున్నారని ఆయన అన్నారు. క్రైస్తవ సోదరులు శాంతికాముకులు అని, ఈ పండుగను అందరూ ఆనందోత్సవాలతో జరుపుకోవాలని తెలిపారు.

కార్యక్రమానికి విచ్చేసిన విద్యార్థుల ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఈనాటి యువత సామాజిక మాధ్యమాలలో వచ్చేటటువంటి వీడియోలు, సినిమాలు చూస్తూ హింసక పాల్పడుతున్నారని అన్నారు.మతాలు అవినీతి,అరాచకం, సమానత్వం, ప్రశాంతతను పెంచడానికి దోహదపడతాయని అన్నారు. విద్యార్థులు దైవత్వాన్ని ఆచరిస్తూ హింస వైపు వెళ్లకుండా ఉండాలని తెలిపారు. అనంతరం కొవ్వొత్తిలు వెలిగించి, కేక్ కట్ చేసి అక్కడ వచ్చిన వారందరికీ క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు జిల్లా రెవెన్యూ అధికారి డి.గంగాధర్ గౌడ్ మాట్లాడుతూ, ప్రపంచంలో అత్యధిక మంది ఆచరించే మతం క్రైస్తవ మతం అని అన్నారు. ప్రపంచంలోనే ప్రజలందరూ అష్టైశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, తోటి మానవులను ఆదరించాలని, ప్రతి వ్యక్తిలో దేవుడిని చూసి ఒకరిని



ఒకరు సహకరించుకోవాలని, అందరికీ దేవుని ఆశీర్వాదాలు కలగజేయాలని కోరుతూ,క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.రెవెన్యూ డివిజన్ అధికారిగా పి.గ్లోరియా మాట్లాడుతూ, ఆనంద, జై జై ద్వానాల మధ్య క్రిస్మస్ పండుగ జరుపు కోవాలని, అందరూ దానధర్మాలు చేస్తూ సంతోషంగా ఉండాలని అన్నారు.క్రైస్తవ మతం ఉన్నతమైన మతం అని, స్వార్థం, అసూయ వదిలి నిన్ను వలే పొరుగు వారిని ప్రేమించు అనే సూక్తుల ప్రకారం ఆచరించి, ఎదుటివారి పట్ల ప్రేమ దయ కలిగి ఉండాలని తెలుపుతూ క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సంక్షేమ శాఖ మరియు క్రైస్తవ మైనార్టీ ఆర్థిక సంస్థ అధికారి షేక్ మహబూబ్ షరీఫ్, జిల్లా అధికారులు, లూథరన్ పాస్టర్ రెవరెండ్ డా.వరబాబు, సాల్వేషన్ ఆర్మీ మేజర్ ఏసుదాసు మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో సాల్వేషన్ ఆర్మీ తరపున బాలికలు రారాజు పుట్టినాడు, మా కొరకే వచ్చినాడు రక్షకుడు యేసయ్య అంటూ నృత్య ప్రదర్శన చేశారు.



## ఆటోనగర్ అభివృద్ధికి స్థలం కేటాయింపు...



**శ్రీకాళహస్తి, డిసెంబర్ 23 (గోదావరి విలేఖరి)** శ్రీకాళహస్తి పట్టణంలో ఆటోమొబైల్ రంగానికి ప్రత్యేక స్థలం కేటాయించి అభివృద్ధి చేస్తామని స్థానిక ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి హామీ ఇచ్చారు. ఆటో మొబైల్ మెకానిక్ ఇంజనీరింగ్ యూనియన్ సభ్యులు ఎమ్మెల్యేను కలిసి తమ సమస్యలను తెలిపారు. ఆటోనగర్ కోసం స్థలం కేటాయించాలని కోరగా ఎమ్మెల్యే స్పందించి ప్రత్యేకంగా స్థలం కేటాయించి, అభివృద్ధి చేస్తామని తెలిపారు. అంతేగాకుండా యూనియన్ సభ్యుల సమస్యలను కూడా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే హామీపై యూనియన్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు గోపి, గౌరవాధ్యక్షుడు రవి నాయుడు, ఉపాధ్యక్షుడు మోహన్, కార్యదర్శి మునిగోపాల్, సాధిక్, సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు...

## కూటమి ప్రభుత్వం సంత్ సేవాలాల్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలి. ఏపీ గిరిజన సంఘాల ఐక్యవేదిక నాయకులు.



**చిలకలూరిపేట:సి కె న్యూస్ ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం వాల్మీకి మహర్షి,కనక దాసు జయంతిలను అధికారికంగా నిర్వహించడం జరిగింది. అదేవిధంగా 2025 ఫిబ్రవరి 15 తేదీన సంత్ సేవలాల్ జయంతిని అధికారికంగా నిర్వహించడమే కాకుండా సెలవు దినంగా ప్రకటించాలని కోరుతు సోమవారం ప్రజా ఫిర్యాదుల వేదిక కార్యక్రమంలో భాగంగా డిప్యూటీ తహసిల్దార్ ఏ.సిహెచ్ వెంకటేశ్వర్లు ఏపీ గిరిజన సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో వినతి పత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఈ విషయమై 2025 జనవరి 2న జరిగే క్యాబినెట్ భేటి లో చర్చించి నిర్ణయం తీసుకొని ప్రకటించాలన్నారు.సుగాలిలా అత్యంత ఆరాధ్య దైవం సేవలాల్ మహారాజ్ జయంతిని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, హర్యానా, గుజరాత్ లాంటి రాష్ట్రాల్లో ఘనంగా నిర్వహిస్తారని, రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచన చేసి సెలవు దినంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ గిరిజన సంఘ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు బి శ్రీను నాయక్, గౌరవ అధ్యక్షులు బి. చిన్న నాయక్, కోశాధికారి బి. రాంబాబు,నాయకులు యం.వెంకటేష్ నాయక్,జి.కృష్ణ నాయక్,జి.సోమ్లా నాయక్,ప్రత్తిపాటి చిన్న తోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## క్షేత్ర పర్యటనలతో నూతన విషయాలు

- ఏడిఏ రమణ రావు అన్నమయ్య జిల్లా పీలేరు



**సి కె న్యూస్ ప్రతినిధి:** వ్యవసాయ రంగంలో క్షేత్ర పర్యటనలతో ఎన్నో కొత్త విషయాలు తెలుస్తాయని పీలేరు ఏడిఏ వైవి రమణ రావు అన్నారు సోమవారం పీలేరు మండలం బాలమువారిపల్లిలో నంద్యాల వ్యవసాయ కళాశాల విద్యార్థులు 10 రోజులపాటు క్షేత్ర పర్యటనకు వచ్చారు ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఈ డి ఏ మాట్లాడుతూ వ్యవసాయ విద్యార్థులు క్షేత్ర పర్యటనకు వెళ్లి రైతులతో మాట్లాడి వారికి సలహాలు సూచనలు ఇచ్చి వారి నుంచి నూతన విషయాలు నూతన పద్ధతులు తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు ఆధునిక యాంత్రికరణను వ్యవసాయానికి అనుసంధానం చేసుకుంటే ఆశించిన ఫలితాలు ఉంటాయని ఆయన తెలిపారు వ్యవసాయ కళాశాల విద్యార్థులు ఇదే విషయాలను రైతులకు వివరించాల్సి ఉంటుందని ఆయన చెప్పారు

## రైతులకు ద్రోహం చేస్తున్న కేంద్రం... రైతు సంఘం ఆధ్వర్యంలో నిరసన...



**శ్రీకాళహస్తి, సి కె న్యూస్ ప్రతినిధి:** కేంద్ర ప్రభుత్వం దేశంలోని రైతులకు తీరని నష్టం కలిగిస్తున్నదని రైతు సంఘం నాయకులు ఆరోపించారు. రైతు సంఘాల నాయకులు ఢిల్లీలో ఆందోళన చేస్తున్నా ప్రభుత్వం ఇప్పటివరకు పట్టించుకోలేదని దీనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. శ్రీకాళహస్తి ఆర్డిఓ కార్యాలయం వద్ద సోమవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. రైతు సంఘం తిరుపతి జిల్లా అధ్యక్షుడు జనార్ధన్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. కేంద్రం ప్రతిపాదించిన నల్ల చట్టాలకు వ్యతిరేకంగా 2021లో రైతులు పెద్ద ఎత్తున ఉద్యమించారని తాత్కాలికంగా కేంద్రం వెనక్కు తగ్గినా తిరిగి వాటిని అమలు చేయడానికి ప్రయత్నిస్తున్నదని ఆరోపించారు. ఇందుకు నిరసనగా ఢిల్లీలో రైతులు ఆందోళన చేస్తున్నారని వారికి సంఘీభావం తెలిపారు. జాతీయ వ్యవసాయ మార్కెట్ విధానాన్ని రద్దు చేయాలని, పంటలకు మద్దతు ధర ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతులకు స్మార్ట్ మీటర్లను ఏర్పాటు చేయడం మంచిది కాదని, రైతులు పండించిన పంటలను ప్రభుత్వం కొనుగోలు చేయాలని నినాదాలు చేశారు. కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు పుల్లయ్య, గురవయ్య, మణి, నాగరాజా తదితరులు కూడా పాల్గొన్నారు...